

4 లో గ్యాస్ సరఫరాకు సంబంధించి ఎలాంటి వదంతులు నమ్మవద్దు

RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM



విలేకరులు కావలెను

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0



ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :102 సంపాదకులు: కలిచేటి వెంకయ్య శుక్రవారం 13 మార్చి 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad


# పెట్టుబడుల కోసం భూకేటాయింపులు సబబే

వైసీపీ ఎంపీ పిల్‌పై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

తక్కువ ధరకు కంపెనీలకు భూములు కేటాయిస్తున్నారంటూ ఎంపీ గురుమూర్తి పిల్

రాయితీలు, భూ కేటాయింపుల్లో ప్రోత్సాహకాలు లేకపోతే కంపెనీలు ఎలా వస్తాయన్న హైకోర్టు

మార్కెట్ ధరకు భూములిస్తే కంపెనీలు ఇతర ప్రాంతాలకు వెళతాయని వ్యాఖ్య




**అమరావతి, సింధూరదర్శిని:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానంపై రాష్ట్ర హైకోర్టు సానుకూల ధోరణి వ్యక్తం చేసింది. తక్కువ ధరకు భూములను కేటాయిస్తున్నారంటూ వైసీపీ ఎంపీ గురుమూర్తి దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ చేపట్టిన ధర్మాసనం, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా మిగిలిపోయిందని ధర్మాసనం గుర్తుచేసింది. రాష్ట్రం ఆర్థికంగా బలోపేతం కావాలంటే భారీ స్థాయిలో పారిశ్రామికీకరణ జరగడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. కంపెనీలకు రాయితీలు, భూమి కేటాయింపుల్లో ప్రోత్సాహకాలు ఇవ్వకుండా మిగతా 2లో...

# ఇది ప్రారంభం మాత్రమే...

గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది: రాహుల్ గాంధీ

దేశానికి ఇంధన సంక్షోభం ముంచుకొస్తోందని రాహుల్ గాంధీ హెచ్చరిక

గ్యాస్, పెట్రోల్, ఎల్పీజీ సరఫరాలో తీవ్ర సమస్యలు తప్పవని ఆందోళన

ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాలే ఈ పరిస్థితికి కారణమని విమర్శ

ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సూచన

ఈ అంశంపై మాట్లాడేందుకు లోక్‌సభలో అనుమతి నిరాకరించారని వెల్లడి



**న్యూఢిల్లీ:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, దేశ ఇంధన భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాల కారణంగా దేశం త్వరలో గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధనాల విషయంలో తీవ్ర సవాళ్లు ఎదుర్కోబోతోందని హెచ్చరించారు. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది... ఇది ప్రారంభం మాత్రమే అని అన్నారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే మేల్కొని, తగిన ఏర్పాట్లు చేయాలని గురువారం డిమాండ్ చేశారు. పార్లమెంట్ వెలుపల విలేకరులతో మాట్లాడిన రాహుల్ గాంధీ, దేశంలో నెలకొన్న గ్యాస్, ఎల్పీజీ పరిస్థితిపై సభలో మాట్లాడేందుకు తాను ప్రయత్నించగా, తనకు అనుమతి లభించలేదని తెలిపారు. “సాధారణంగా సభలో మాట్లాడటానికి ఒక పద్ధతి ఉంటుంది. కానీ ఇప్పుడు కొత్త విధానం మొదలైనట్లుంది. నేను మాట్లాడాలనుకున్న అంశంపై ముందు మంత్రి నిర్ణయిస్తారు, ఆ తర్వాతే నేను మాట్లాడాలి. మళ్ళీ ఆ తర్వాత మంత్రి స్పందిస్తారు. ఈ కొత్త పద్ధతి ఆశ్చర్యంగా ఉంది” అంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, “రాబోయే రోజుల్లో గ్యాస్, పెట్రోల్, అన్ని రకాల ఇంధనాలు పెద్ద సమస్యగా మారనున్నాయి. ఎందుకంటే మన ఇంధన భద్రత దెబ్బతింది. ప్రభుత్వ లోపభూయిష్ట విదేశాంగ విధానం ఈ సమస్యను సృష్టించింది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ మేల్కొని సన్నాహాలు ప్రారంభించాలి. లేకపోతే కోట్లాది మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమవుతారు” అని స్పష్టం చేశారు. ఈ సమస్య కేవలం ఇరాన్ వంటి దేశాలు ఇంధన సరఫరాను అనుమతిస్తాయా లేదా అనేదాని కంటే చాలా పెద్దదని రాహుల్ అన్నారు. మిగతా 2లో...



# 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో ఏపీ జెన్కో చారిత్రాత్మక రికార్డు

సీఎం చంద్రబాబు సలహాలు, జెన్కో సిబ్బంది కృషితోనే రికార్డు ఉత్పత్తి

గృహ, పారిశ్రామిక, వ్యాపార అవసరాలకు నిరంతరాయ విద్యుత్తే లక్ష్యం

వేసవి విద్యుత్ అవసరాలు తీర్చేందుకు సిద్ధంగా ఉండాలి

జెన్కో రికార్డు సాధనకు కృషి చేసిన అందరికీ అభినందనలు

ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి, సింధూరదర్శిని:** రాష్ట్ర విద్యుత్ చరిత్రలో మొదటి సారి ఏపీ జెన్కో 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో లైఫ్ టైం రికార్డు సాధించడం మిగతా 2లో...

# వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదు

కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం – రెండో రోజు కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు సమీక్ష


వడదెబ్బ మరణాలు నివారించాలని స్పష్టమైన ఆదేశం

వైద్యంలో ఏఐ, టెక్నాలజీ వినియోగాన్ని పెంచాలని సూచన

108 అంబులెన్సులు వేగంగా చేరేలా చర్యలు చేపట్టాలి

ఉపాధి కూలీలు, పశువుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టీకరణ

**అమరావతి, సింధూరదర్శిని:** ఈసారి వేసవి తీవ్రత ఎక్కువగా ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. వడగాలుల కారణంగా రాష్ట్రంలో ఒక్క మరణం కూడా సంభవించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను గట్టిగా ఆదేశించారు. అమరావతిలో రెండో రోజు కొనసాగుతున్న 6వ జిల్లాల కలెక్టర్ల సదస్సులో ఆయన వైద్యారోగ్యం, వేసవి ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎండలో పనిచేసే ఉపాధి హామీ కూలీల విషయంలో ప్రత్యేక మిగతా 2లో...







# పైలట్ల డ్యూటీ టైమ్‌పై ఎయిర్ ఇండియా కీలక ప్రతిపాదన

పైలట్ల పని గంటలపై సడలింపు కోరుతూ డీజీసీఏను ఆశ్రయించిన ఎయిర్ ఇండియా

మధ్యప్రాచ్య ఉద్రిక్తతల వల్ల విమానాల దారి మళ్లింపు ప్రధాన కారణం

పనివేళలు, డ్యూటీ పీరియడ్ పొడిగించాలని విజ్ఞప్తి

ఎయిర్ ఇండియా ప్రతిపాదనను పరిశీలిస్తున్న డీజీసీఏ

**న్యూఢిల్లీ:** మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా విమానయాన సంస్థలు తమ మార్గాలను మార్చుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా... పైలట్ల విమాన విధి నిర్వహణ సమయ పరిమితి నిబంధనల నుంచి తాత్కాలికంగా సడలింపు ఇవ్వాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌ను మిగతా 2లో...

# రక్షణ తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతాం

రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్

జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ ప్రాజెక్టుకు శంకుస్థాపన

ఈ బృహత్తర ప్రాజెక్టు ఏర్పాటుతో భారత స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యం బలోపేతమవుతుందని వ్యాఖ్య

మత్స్యకారులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి లోకేష్ భరోసా

నెల్లూరు (సింధూర దర్శిని) 12 మార్చి నెల్లూరు జిల్లా ; రాష్ట్రాన్ని రక్షణ తయారీ, సముద్ర సాంకేతిక రంగాల్లో దేశంలోనే ప్రముఖ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.

గురువారం నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ సమీపంలో ఏర్పాటు చేయనున్న సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ సంస్థకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ప్రపంచంలోనే గొప్ప పరిశ్రమను తమ రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన కంపెనీ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. తన యువగళం పాదయాత్ర సమయంలో ప్రాంత మత్స్యకారులకు, వారి పిల్లలకు భవిష్యత్తుకు అండగా ఉంటామని హామీ ఇచ్చాను అని, ఆ హామీని నిలబెట్టుకుంటూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నట్లు చెప్పారు.దేశ రక్షణ రంగానికి అవసరమైన అత్యాధునిక సాంకేతిక పరికరాల తయారీలో ఈ



సంస్థ కీలక పాత్ర పోషించనుందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆటోనమస్ మారిటైమ్ సిస్టమ్స్, అన్‌మ్యాన్డ్ సర్ఫేస్ వెసల్స్, ఆధునిక సముద్ర సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి జరగనుందని తెలిపారు. ఈ కంపెనీతో తనకు ఒక బలమైన అనుబంధం ఉందని చెప్పారు. రాష్ట్రానికి వచ్చిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు, భారత స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లడమే కాకుండా, సముద్ర సాంకేతికతలో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలకనుంది. తీర ప్రాంత భద్రత మరియు పర్యవేక్షణను మరింత బలోపేతం చేస్తూ, మత్స్యకార రంగం మరియు పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి ఈ కేంద్రం ఒక గొప్ప ఊతంగా నిలవనుందని లోకేష్ అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు వెయ్యి మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడనున్నాయని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర యువతకు అధునాతన సాంకేతిక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.భారతదేశం సువిశాలమైన సముద్ర తీర ప్రాంతాన్ని కలిగి ఉందని, అందులో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని మంత్రి చెప్పారు. సముద్ర తీర ప్రాంతాలను ఆధునిక పరిశ్రమల కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని మిగతా 2లో...

## ఇది ప్రారంభం మాత్రమే...

(మొదటిపేజీ తరువాయి)

"మనం ఒక అస్థిరమైన కాలంలోకి అడుగుపెడుతున్నాం. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మన ప్రజలు ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని తెలిపారు. తాను చేస్తున్నది రాజకీయ విమర్శ కాదని, రాబోయే పెను ప్రమాదం గురించి కేవలం హెచ్చరిస్తున్నానని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. "ఇది రాజకీయ ప్రకటన కాదు. నా కళ్లకు ఓ పెద్ద సమస్య కనిపిస్తోంది. ప్రపంచం మారుతోంది, దాని నిర్మాణం కూడా మారుతోంది. కాబట్టి మనం కూడా మన ఆలోచనా ధోరణిని మార్చుకోవాలి. స్పష్టతతో పనిచేయకపోతే, మారుతున్న ప్రపంచంలో భారత్‌ను 'కేంద్రంగా' నిలపకపోతే సమస్యలు తప్పవు" అని ఆయన పేర్కొన్నారు.

## పెట్టుబడుల కోసం భూకేటాయింపులు సబబే

(మొదటిపేజీ తరువాయి)

పెట్టుబడులు ఎలా వస్తాయని కోర్టు ప్రశ్నించింది. మార్కెట్ ధరకే భూములిస్తే, కంపెనీలు తమకు అనుకూలమైన ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించింది. భూకేటాయింపులను కేవలం ఒక అంశంగా చూడకూడదని, వాటి ద్వారా రానున్న రోజుల్లో వచ్చే ఉపాధి, అభివృద్ధిని పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ప్రస్తుత ప్రభుత్వ పాలసీలతో మరో 200 ఏళ్ల పాటు రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుందని అభిప్రాయపడింది. ప్రభుత్వ విధానాల వల్ల పెట్టుబడులు పెట్టలేకపోతున్నామని ఏ కంపెనీ కోర్టుకు రాలేదని, కేవలం ఒక రాజకీయ నేత మాత్రమే ఈ విధానాన్ని సవాల్ చేస్తూ కోర్టుకు వచ్చారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వేలం ద్వారా భూములిస్తే ఆశించిన ఫలితాలు రాకపోవచ్చని కోర్టు అంచనా వేసింది. హైకోర్టు వ్యాఖ్యలతో పారిశ్రామికవేత్తలకు భూముల కేటాయింపు విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు న్యాయపరంగా బలమైన మద్దతు లభించినట్లయింది.

## వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదు

(మొదటిపేజీ తరువాయి)

జాగ్రత్తలు తీసుకోవాలని, పశువుల కోసం నిర్మించిన నీటి తొట్టెలను నిరంతరం నీటితో నింపాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమలవుతున్న పశు బీమా పథకాన్ని సమర్థంగా అమలు చేయాలన్నారు. వైద్యారోగ్య రంగంపైనా సీఎం పలు కీలక సూచనలు చేశారు. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో వైద్య పరీక్షలు చేసే వ్యవస్థలను అందుబాటులోకి తేవడాన్ని అభినందించారు. తక్కువ ఖర్చుతో, సులభంగా తరలించగలిగే వైద్య పరికరాలను తయారు చేయాలని సూచించారు. మారుమూల ప్రాంతాలకు సైతం 108 అంబులెన్సులు వేగంగా చేరుకునేలా రూట్ ఆప్టిమైజేషన్ చేయాలని ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ హబ్ (ఆర్టీఐహెచ్) ద్వారా మరిన్ని ఆవిష్కరణలు చేసి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## పైలట్ల డ్యూటీ టైమ్‌పై ఎయిర్ ఇండియా కీలక ప్రతిపాదన

(మొదటిపేజీ తరువాయి)

ఆశ్రయించింది. కొన్ని సుదూర మార్గాల విమానాలకు ముగ్గురు పైలట్లకు బదులుగా ఇద్దరితోనే నడపడానికి, అలాగే గరిష్ఠ ప్రయాణ సమయాన్ని పెంచడానికి అనుమతి ఇవ్వాలని ఎయిర్ ఇండియా కోరింది. ప్రస్తుతం ఉన్న 10 గంటల గరిష్ఠ ప్రయాణ సమయాన్ని 1 గంట 3 నిమిషాలు పెంచి, సుమారు 11 నుంచి 11.5 గంటలకు పొడిగించాలని అభ్యర్థించింది. అలాగే, గరిష్ఠ ఫ్లైట్ డ్యూటీ పీరియడ్‌ను 13 గంటల నుంచి 1 గంట 45 నిమిషాలు పెంచి, 14 గంటల 45 నిమిషాలకు చేర్చాలని కోరింది. మధ్యప్రాచ్యంలోని కొన్ని దేశాల గగనతలంలో ఆంక్షలు, భారత విమానాలకు పాకిస్థాన్ గగనతలం మూసివేయడం వంటి కారణాలతో విమానాలు అరేబియా సముద్రం, మధ్య ఆసియా మీదుగా సుదీర్ఘ మార్గాల్లో ప్రయాణించాల్సి వస్తోంది. దీనివల్ల ప్రయాణ సమయం, ఇంధన వినియోగం పెరగడమే కాకుండా, సిబ్బంది డ్యూటీ సమయంపై కూడా ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పటికే 11 మధ్యప్రాచ్య దేశాల గగనతలాన్ని ప్రమాదకర జోన్లుగా పరిగణిస్తూ, వాటిని వాడొద్దని డీజీసీఏ భారత విమానయాన సంస్థలకు సూచించింది. ఇరాన్, ఇరాక్ గగనతలాన్ని తప్పించడం వల్ల ఎయిర్ ఇండియా పలు సుదూర విమానాల ప్రయాణ సమయం గణనీయంగా పెరిగింది. ఈ కారణంగా గత వారం పలు విమానాలను రద్దు చేసింది. ప్రస్తుతం ఎయిర్ ఇండియా ప్రతిపాదనను నియంత్రణ సంస్థ పరిశీలిస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే, ఇండిగో వంటి ఇతర విమానయాన సంస్థల నుంచి ఇలాంటి అభ్యర్థనలు ఇంకా రాలేదని అధికారులు తెలిపారు.

## సీఎం చంద్రబాబు అభినందించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేశ్

**విశాఖలో భారీ అమ్యూజ్‌మెంట్ పార్క్**

**రూ.100 కోట్లతో ఒప్పందం**

**ముంబై పర్యటన విజయవంతం అయిందన్న మంత్రి కందుల దుర్గేశ్**

అమరావతి, సింధూరదర్శిని:ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలోకి పెట్టుబడులను ఆకర్షించేందుకు తాను జరిపిన ముంబై పర్యటనను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించడంపై రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేశ్ ఆనందం వ్యక్తం చేశారు. సీఎం ప్రశంసలు తనలో మరింత ఉత్సాహాన్ని నింపాయని ఆయన తెలిపారు. ముంబయిలో జరిగిన ఐఏపీఐ ఎక్స్‌పోలో తాను పాల్గొని, రాష్ట్ర పర్యాటక పాలసీ, పెట్టుబడిదారులకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించినట్లు మంత్రి తెలిపారు. దీనికి అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. ప్రముఖ సంస్థ 'మోడ్రన్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్' విశాఖపట్నంలో రూ.100 కోట్ల పెట్టుబడితో ఒక భారీ అమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినట్లు వెల్లడించారు. ఈ పర్యటనలోనే ఏఐ ఆధారిత సినిమా, స్కిల్ డెవలప్‌మెంట్ అవకాశాలపై యూరోస్ సంస్థ ప్రతినిధులతో ఫలప్రదమైన చర్చలు జరిపినట్లు దుర్గేశ్ వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశంతో అమరావతిలో 'క్రియేటివ్ సిటీ'ని ఏర్పాటు చేసి, రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీకి కొత్త అవకాశాలు సృష్టించేందుకు అన్ని రకాలుగా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో ఏపీ జెన్కో చారిత్రాత్మక రికార్డు

(మొదటిపేజీ తరువాయి)

గొప్ప విషయమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (జెన్కో)ను స్థాపించిన దగ్గర నుంచి ఇప్పటి వరకు ఎప్పుడూ నమోదు కాని విధంగా 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, 5730 మెగావాట్ల ఎక్స్-బస్ ఉత్పత్తి సాధించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో ఇచ్చిన సలహాలు, సూచనలతో పాటు జెన్కో సిబ్బంది ప్రత్యేక కృషి ప్రధాన కారణమని మంత్రి పేర్కొన్నారు. జెన్కో సాధించిన అసాధారణ విజయం సందర్భంగా జెన్కో అధికారులతో గురువారం నాడు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సచివాలయం నుంచే వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జెన్కో అధికారులను అభినందించారు. గృహ, పారిశ్రామిక, వ్యాపార అవసరాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరానే లక్ష్యంగా అధికారులు పని చేయాలని సూచించారు. జెన్కో సాధించిన రికార్డు ఉత్పత్తిలో పాలుపంచుకున్నసిబ్బంది అందరికీ మంత్రి గొట్టిపాటి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

**వేసవి విద్యుత్ అవసరాల కోసం ముందస్తు చర్యలు**

రాబోయే వేసవిలో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశముందని మంత్రి గొట్టిపాటి అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సంస్థలు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గృహ, పారిశ్రామిక, వ్యాపార వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ అందించే లక్ష్యంతో దానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తితో పాటు రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్‌ను కూడా విజయవంతంగా తీర్చడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి సానుకూల సంకేతమని మంత్రి తెలిపారు. ముఖ్యంగా రాబోయే వేసవి నెలల్లో విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. విద్యుత్ అంతరాయాలకు అవకాశం లేకుండా చూడాలన్నారు.

**మౌలిక వసతుల బలోపేతంతో భారం తగ్గింపు**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏపీ జెన్కో ను సర్వనాశనం చేశారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ప్రైవేట్ సంస్థల నుంచి అధిక ధరలకు అత్యధికంగా విద్యుత్ కొనుగోలు చేసి రాష్ట్ర ప్రజల పై రూ. 32 వేల కోట్ల భారాన్ని మోపారని విమర్శించారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఏకంగా తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి సామాన్య ప్రజలపై భారం వేశారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం వినియోగదారులపై భారం తగ్గించేందుకు అనేక చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగానే దేశంలో ఎక్కడాలేని విధంగా 13 పైసల ట్రూ డౌన్ ను ఇప్పటికే అమలు చేసి కొత్త చరిత్ర సృష్టించిందని తెలిపారు. అదే విధంగా విద్యుత్ వ్యవస్థలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో వేల కోట్ల రూపాయిలతో వందలాది సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నామన్నారు. కొత్త విద్యుత్ లైన్లను కూడా వేస్తున్నామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, జెన్కో ఎండీ పి. పుల్లారెడ్డి, ఏపీ జెన్కో, ఏపీ సీపీడీసీఎల్ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# రక్షణ తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతాం






(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో పనిచేస్తోందన్నారు. లక్షలాది కుటుంబాలు రాష్ట్రంలో సముద్ర తీరంపై ఆధారపడి జీవిస్తున్నాయని, అందుకనే ముఖ్యమంత్రి ఈ రంగాన్ని అభివృద్ధి చేయాలని ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆక్వా రంగం, మత్స్యకార రంగాలను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రీమ్ ప్రాజెక్ట్ అని, దీని ద్వారా మత్స్యకారుల జీవన స్థితిగతులు మారనున్నట్లు చెప్పారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుతో 25 వేల మత్స్యకార కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని, 1250 మేకనైజ్డ్ బోట్లు నిలుపుకునేలా, 41 వేల టన్నుల చేపల నిల్వ సామర్థ్యంతో ఈ ఫిషింగ్ హార్బర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారులకు ఈ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ఇందులో ఎటువంటి సందేహం లేదని మంత్రి నారా లోకేష్ మత్స్యకారుల్లో భరోసా నింపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధితో పాటు ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటు కావడం ద్వారా తీర ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట పడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో బ్లూ ఎకానమీ, సముద్ర పరిశ్రమలు మరియు ఆధునిక సాంకేతిక రంగాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.


ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీతో ప్రపంచంలో అద్భుతమైన ఇండస్ట్రీని జువ్వలదిన్నెలో ఏర్పాటుచేయడం మనందరి అదృష్టంగా భావించాలన్నారు. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నే వేదికగా ప్రపంచంలోనే మొట్టమొదటి సాగర్ డిఫెన్స్ అటానమస్ మారిటైమ్ షిప్‌బిల్డింగ్ సిస్టమ్స్ సెంటర్ కు శంకుస్థాపన జరగడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే గర్వకారణమన్నారు. ఇక్కడి డ్రోన్లను ఉపయోగించి సముద్రంలోని ఏ ప్రాంతంలో ఎక్కువ మత్స్యసంపద ఉందో కూడా తెలుసుకోవచ్చున్నారు. ఈ పరిశ్రమ మత్స్యకారుల కూడా



ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సుమారు వెయ్యి మందికి మరో రెండేళ్లలో ఈ ఇండస్ట్రీ ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఉపాధి కోసం వలసలు వెళ్లనక్కరలేదని, మన సొంత ఊర్లోనే ఉద్యోగాలు చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి కొత్తపుంతలు తొక్కుతుందన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు, యువనేత నారా లోకేష్ కృషితో రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ రక్షణరంగానికి సంబంధించిన పరిశ్రమను జువ్వలదిన్నెలో నెలకొల్పడం నెల్లూరుజిల్లాకు ఒక కానుక అన్నారు. ప్రపంచంలోని మొట్టమొదటిసారిగా భారతరక్షణ రంగం, సాగర్ డిఫెన్స్ కంపెనీ కలిసి రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషితో అతిపెద్ద పరిశ్రమను జువ్వలదిన్నె హర్బర్ కేంద్రంగా నెలకొల్పడం ఈ ప్రాంతవాసుల అదృష్టంగా చెప్పారు. అమరజీవి పొట్టిశ్రీరాములు మెమేరియల్ సెంటర్‌గా జువ్వలదిన్నెలో నారా లోకేష్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మత్స్యకార గ్రామాలకు బ్రిడ్జిలు, రహదారులు, తుఫాను బిల్డింగ్‌లన్నీ కూడా నారా లోకేష్ హయంలోనే నిర్మించినట్లు గుర్తుచేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటు వలన మత్స్యకారులకు ఎంతో మేలు చేకూరుతుందని బీద రవిచంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు. కావలి శానససభ్యులు దగ్గుమాటి వెంకృష్ణారెడ్డి మాట్లాడుతూ బ్రహ్మంగారి కాలజ్ఞానం మేరకు పెద్దఎత్తున పరిశ్రమల ఏర్పాటుతో కావలి కనకపట్టణంగా మారుతుందన్నారు. నారా లోకేష్ దూరదృష్టితో అనేక పరిశ్రమల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా మారుతుందన్నారు. అటు రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ ప్రాజెక్టు, ఇటు జువ్వలదిన్నె హర్బర్ కేంద్రంగా సాగర్ డిఫెన్సీ పరిశ్రమ, ఇంకా మరెన్నో నూతన పరిశ్రమలు కావలి సమీపంలో ఏర్పాటుకావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా చెప్పారు. ఇందుకు కృషిచేస్తున్న నారా లోకేష్‌కు కావలి ప్రజలు ఎప్పటికీ రుణపడి వుంటారన్నారు. మత్స్యకారులకు సేవ చేసే భాగ్యం తనకు లభించడం చాలా ఆనందంగా వుందన్నారు. జువ్వలదిన్నెలో ఫిషింగ్‌హార్బర్‌ను తాను నిర్మించానని, తన హయంలోనే అనేక పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటు కావడం మనసుకు సంతృప్తిగా ఉందన్నారు. ఈ పరిశ్రమ మత్స్యకారులకు భరోసాగా నిలుస్తుందని, దీనిని మనమంతా మనస్ఫూర్తిగా స్వాగతించి, సహకారం అందించాలన్నారు. ఇది ఒక పారిశ్రామికవాడగా అభివృద్ధి కానుందన్నారు. సాగర్ డిఫెన్స్‌లో కావలి పట్టణ యువతకు, సమీప గ్రామాల యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నారా లోకేష్‌ను కోరారు. తొలుత నెల్లూరుజిల్లా బోగోలు మండలం కప్పరాళ్లతిప్ప వద్ద మంత్రి నారా లోకేష్‌కు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి కృష్ణారెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ ను చూసేందుకు పెద్దఎత్తున విచ్చేసిన కార్యకర్తలు..అందరికి లోకేష్ అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఎమ్మెల్యేలు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, సాగర్ డిఫెన్స్ కంపెనీ చైర్మన్ నికుంజ్, సీఈఓ ఆర్ కే బి సింగ్, సౌరబ్ పాటిల్, దయానంద్, సునీల్, ఏపీ మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, సీఈవో అభిషేక్ కుమార్, పలువురు ప్రముఖులు, కంపెనీ ప్రతినిధులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.







# దీవించమ్మ ముత్యాలమ్మతల్లి

గూడూరు( సింధూర దర్శిని) 12 మార్చి నెల్లూరుజిల్లా ; దీవించమ్మ ముత్యాలమ్మ తల్లి అంటూ భక్తులు లక్షలాదిగా తరలివచ్చి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. చిల్లకూరు మండల పరిధిలోని తూర్పు కనుపూరు గ్రామంలో స్వయంభుగా వెలసి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా నిత్యం పూజలు అందుకుం టున్న ముత్యాలమ్మ తల్లికి ఎంతో ప్రతిష్టాత్మకంగా నాలుగు రోజులు పాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహిస్తారు. అందులో భాగంగా గురువారం మూడవరోజు ముత్యాలమ్మ అమ్మవారికి బంగారు చీరతో అలంకారం చేశారు. అనంతరం ముత్యాలమ్మ భక్తులకు బంగారు చీరలో దర్శనమిచ్చారు. ఆంధ్ర , తెలంగాణ, కేరళ ,కర్ణాటక, రాష్ట్రాల నుండి లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారి గుడి చుట్టూ వెయ్యి కళ్ల కుండలతో తిరిగి ప్రదక్షిణలు చేసి దీవించమ్మ తల్లి ముత్యాలమ్మ అంటూ అమ్మవారిని దర్శించుకొని, మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షలాదిగా భక్తులు తరలిరావడంతో కీ లైన్‌లు కిక్కిరిశాయి.

**బంగారు చీరలో భక్తులకు దర్శనం ఇచ్చిన ముత్యాలమ్మ**

**వైభవంగా యారా గురునాథస్వామి, అంకమ్మ దేవతల ఉత్సవం**

**వీరదాళ్లతో గొల్లల వేడుకలు**

**పోలేరమ్మను దర్శించుకున్న భక్తులు**

### వైభవంగా యారా గురునాథస్వామి, అంకమ్మ దేవతల ఉత్సవం

జాతరలో భాగంగా మూడవరోజు యారా గురునాథ స్వామి అంకమ్మ దేవతల ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవం ముందు తప్పెట్లు తాళాలతో, కొమ్ము వాయిద్యాలతో అంగరంగ వైభవంగా గొల్లలు వీర తాళ్లు వేస్తూ నృత్యాలు చేశారు. ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తులు వేలాదిక తరలివచ్చారు.

### పోలేరమ్మను దర్శించుకున్న భక్తులు

జాతరలో భాగంగా మూడవరోజు గురువారం ముత్యాలమ్మను దర్శించుకున్న భక్తులు తాత్కాలికంగా వేసిన పూరి గుడిసెలో గంగ మిట్ట మీద తీరి ఉన్న పోలేరమ్మను భక్తులు దర్శించుకొని, మొక్కులు తీర్చుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.





# హైవేల వెంట వేసైడ్ అమెనిటీస్‌కు పెట్టుబడిదారుల ఆసక్తి



**ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

**జిల్లా కలెక్టర్ ప్రతిపాదనకు అనుగుణంగా పశు భీమా యోజన పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా రూ.11 లక్షల నుంచి రూ.30 లక్షలకు పెంచిన ముఖ్యమంత్రి**

నెల్లూరు (సింధూర దర్శిని) 12 మార్చి నెల్లూరు జిల్లా ; జిల్లాలో రోడ్డు మరియు హైవే మార్గాల వెంట ప్రయాణికులకు అవసరమైన ఆధునిక సౌకర్యాలను కల్పించే వేసైడ్ అమెనిటీస్ ఏర్పాటుకు పెట్టుబడిదారుల నుంచి గణనీయమైన ఆసక్తి వ్యక్తమవుతోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. గురువారం అమరావతి లోని రాష్ట్ర సచివాలయం 5వ బ్లాక్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన 6వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండవ రోజు సమావేశంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ.. జిల్లాలో వేసైడ్ అమెనిటీస్ ఏర్పాటు చేయడానికి పెట్టుబడిదారుల నుంచి గణనీయమైన ఆసక్తి వ్యక్తమవుతోందని తెలిపారు. రోడ్డు పక్కన, ముఖ్యంగా జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల వెంబడి ఈ వేసైడ్ సౌకర్యాల నిర్మాణానికి భూములను కొనుగోలు చేయాలని కొంతమంది పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారని, ఇప్పటికే కొన్ని అనుకూల స్థలాలను కూడా గుర్తించినట్లు ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టుల్లో ప్రయాణికులకు సౌకర్యంగా ఫుడ్ కోర్టులు, పెట్రోల్ బంకులు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ఇవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయని చెప్పారు. అదనంగా ప్రజలకు వినోదాన్ని అందించే విధంగా ఫన్ పార్క్ ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా ఉందని తెలిపారు.అయితే ప్రస్తుతం ఈ ప్రాజెక్టుల్లో వసతి గదులు ఏర్పాటు చేసే ప్రణాళిక లేదని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఏపీఐఐసీ ద్వారా ప్రాసెస్ చేయాలా, లేక ఆంధ్రప్రదేశ్ టూరిజం డిపార్ట్మెంట్ ద్వారా ప్రాసెస్ చేయాలా అన్న దానిపై కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పశు భీమా యోజన పథకం కింద జిల్లాకు కేటాయించిన నిధులను రూ.11 లక్షల నుంచి రూ.30 లక్షలకు పెంచాలని జిల్లా కలెక్టర్ కోరగా, వెంటనే ముఖ్యమంత్రి ఆ ప్రతిపాదనను ఆమోదిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు.

# ఎమ్మెల్యేకు తప్పిన ప్రమాదం




గూడూరు( సింధూర దర్శిని) 12 మార్చి నెల్లూరు జిల్లా ; మంత్రి నారా లోకేష్ బాబు నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా లోకేష్ బాబు కాన్వాయి లో అల్లూరు సున్నపు బట్టి రోడ్డు దగ్గర గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెహికల్ ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వెహికల్ మాత్రం డ్యామేజ్ అయింది అని తెలిపారు.

# గ్యాస్ సరఫరాకు సంబంధించి ఎలాంటి వదంతులు నమ్మవద్దు

**జిల్లాలో గ్యాస్ నిల్వలు తగినంతగా నిల్వ ఉన్నాయి**

**జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు**



తిరుపతి (సింధూర దర్శిని ) 12 తిరుపతి జిల్లా ; ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం వలన గృహ అవసరాలకు సంబంధించిన గ్యాస్ నిల్వలు కొరత విషయంలో ఎలాంటి వదంతులు నమ్మవద్దని జిల్లాలో తగినంతగా గ్యాస్ నిల్వలు ఉన్నాయని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల తో గ్యాస్ నిల్వల పై జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం వలన గృహ అవసరాలకు సంబంధించిన గ్యాస్ నిల్వలు కొరతకు ఎలాంటి వదంతులు నమ్మవద్దని తగినంతగా గ్యాస్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో గ్యాస్ సరఫరా సజావుగా అందరికీ చేయడం జరుగుతుందని అన్నారు. గృహ అవసరాలకు గ్యాస్ సరఫరా లో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలను ఆదేశించారు. గృహ అవసరాల తో పాటు వసతి గృహాలకు తగినంత గ్యాస్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచలం రాజు,డిప్యూటీ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

**రీజనల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్**

గూడూరు( సింధూర దర్శిని) 12 మార్చి నెల్లూరు జిల్లా; బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని రీజనల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ ఆజాద్ మాట్లాడుతూ చిల్లకూరు మండల పరిధిలోని తమ్మిన పట్టణం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా వెలసియున్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆలయ చైర్మన్ కోటా సతీష్ యాదవ్ , ఆలయ ఈవో గిరి కృష్ణతో కలిసి గురువారం బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలియజేశారు.



# ఘనంగా వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**జెండాను ఎగరవేసిన ఎమ్మెల్సీ మేరిగా మురళీధర్ - కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నాయకులు**

గూడూరు (సింధూర దర్శిని) 12 మార్చి నెల్లూరు జిల్లా ; స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి స్వర్ణయగా పాలనను తీసుకువచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారని పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకొని అధికారంలో కూర్చున్న వెంటనే అనేక సంక్షేమ పథకాలు అందించారని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరీగా మురళి వెల్లడించారు. గూడూరు పట్టణంలో జరిగిన వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గూడూరు పట్టణంలోని వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ మేరీగ మురళి వైసిపి పార్టీ జెండాను ఎగురవేశారు. కేకును కట్ చేసి అందరికీ అందించారు ఎమ్మెల్సీ మేరీగ మురళి మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయన ఆశయ సాధన కొరకు జగన్మోహన్ రెడ్డి పార్టీని స్థాపించి పాదయాత్రలో రాష్ట్రమంతా తిరిగి ప్రజల కష్టాలు తెలుసుకున్నారని తెలిపారు వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. కూటమి



ప్రభుత్వం మాయ మాటలు చెప్పి మోసం చేసిందని ప్రజలు గుర్తించారని మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాలని ప్రజలు నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో అండగా ఉన్న నాయకులకు తప్పక గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి శ్రీనివాసులు ,విజయకుమార్ రెడ్డి ,మహేందర్ రెడ్డి, రాధారెడ్డి ,మురళి, రాజేష్ ,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తెనాలి, సింధూరదర్శిని: పట్టణంలోని గంగానమ్మపేటలో గల వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలకు మాజీ శాసనసభ్యులు వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నాబత్తుని శివకుమార్ హాజరై తొలుత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతిమకు పుష్పమాలాంకృతం భావించి నివాళులర్పించారు. అనంతరం పలు ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన సమాజ హిత సేవా కార్యక్రమాల్లో సైతం మాజీ ఎమ్మెల్యే అన్నవర్తన శివకుమార్ పాల్గొన్నారు. వృద్ధులకు దుస్తులు పంపిణీ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలను పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఆసందర్భంగా అన్నాబత్తిని శివకుమార్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ పేదల కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు. పార్టీ అధికారం లో ఉన్న కాలంలో అట్టడుగు వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి దోహదపడిందని తెలియజేశారు. పార్టీకి విన్నంటి ఉంటున్న శ్రేణులకు పార్టీ కోసం పనిచేసే వారికి సముచితస్థానం తప్పకుండా దక్కుతుందని భరోసా కల్పించారు. ఆ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిపోయిన రాధిక, కౌన్సిలర్లు గుంటూరు కోటేశ్వరరావు, దుబాయ్ బాబు,వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## జాతీయ స్పైసెస్ బోర్డ్ మెంబర్ పర్యటన



తెనాలి, సింధూరదర్శిని: నేషనల్ స్పైసెస్ బోర్డు మెంబర్ కొత్తూరు వెంకట సుబ్బారావు బుధవారం తెనాలి అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. పర్యటనలో ముఖ్యంగా డెల్టా ప్రాంతంలో సాగు అవుతున్న పసుపు పంట సాగుచేస్తున్న రైతాంగాన్ని కొల్లిపర,తెనాలి ప్రాంతాలలో కలుసుకొని సాగులో ఎదురవుతున్న సవాళ్లు, మార్కెటింగ్ విత్తన లభ్యత మరియు స్థానికంగా సగవుతున్న పంట యొక్క నాణ్యత పండించే పసుపులో లభించే తరుగు ఎంత శాతం ఉన్నది మరియు భూసారం వంటి అంశాలపై రైతులతో మాట్లాడటం జరిగినది. స్థానిక రైతులైన రెడ్డి వెంకటప్పారెడ్డి మరియు వేణుగోపాల్ రెడ్డి , తియ్యగుర రామకృష్ణ రెడ్డి మరియు భీమవరపు సుధీర్ రెడ్డి తదితర రైతులతో ఆయన చర్చించడంజరిగినది. ఆ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కఠారి వాసుదేవనాయుడు, చుండూరు ఉమామహేశ్వరరావు, రెడ్డి శివపార్వతి, మండల ప్రెసిడెంట్ మంద్రు మురళీధర్ పాల్గొన్నారు.

## ఉచితంగా కంటి వైద్య పరీక్షలు

**తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి**






గూడూరు (సింధూరదర్శిని) 12 మార్చి నెల్లూరు జిల్లా ; మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో ఎల్ వి ప్రసాద్ కంటి వైద్య విజ్ఞానసంస్థ వారి ఆధ్వర్యంలో స్వర్ణభారత్ ట్రస్టు వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా శ్రావణి రెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరంలో దాదాపుగా 400 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికి స్వర్ణభారత్ ట్రస్టు వారి ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ మల్లి శ్యామల,క్రిస్టియన్ సెల్ మెంబర్ తాటిపర్తి.శ్రీనివాసులు, నియోజక కమిటీ సభ్యులు చెన్నూరు. అంకమ్మ, మేఖల.మాధవి,బూత్ కన్వీనర్ అద్దంకి.శ్రీను, వేడిచెర్ల వెంకటేశ్వర్లు, ట్రస్టు సిబ్బంది అనూప్ ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పన్నుల వసూలు వేగవంతం చేయండి

ఇంకొల్లు (సింధూరదర్శిని): ఇంకొల్లు మండల పరిధిలో పంచాయతీ సెక్రెటరీ లు ఇంటి పన్నులు వసూళ్లు వేగవంతం చేయాలని డిపిఓ కేవల్ ప్రభాకర్ రావు అన్నారు ఇంకొల్లు మండల పరిధిలోని పావులూరు గ్రామ పంచాయతీని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు పన్నుల వసూళ్లపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఇంటి పన్నులు కట్టిన నివాసితులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

# రేణిగుంట విమానాశ్రయంలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం





రేణిగుంట( సింధూర దర్శిని) 12 మార్చి తిరుపతి జిల్లా ; నెల్లూరు జిల్లా పర్యటన నిమిత్తం గురువారం రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ మరియు ఆర్టిజీ శాఖ మంత్రి నారా లోకేష్ కి ఘన స్వాగతం లభించింది.
జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, చంద్రగిరి, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి, గూడూరు ఎమ్మెల్యే లు పులివర్తి నాని, నెలవెల విజయశ్రీ, బొజ్జల సుధీర్ రెడ్డి, ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, ఎం ఎల్ సి బల్లి కళ్యాణ చక్రవర్తి, తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, కార్పొరేట్లు, నరసింహచారి నరేంద్ర, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు మంత్రి వర్యులకు ఘన స్వాగతం పలికారు.










# పవిత్ర రంజాన్ మాసం దానధర్మాల ప్రతీక

**ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి**

భీమవరం, సింధూరదర్శిని:
ప్రతి ఒక్క ముస్లిం భక్తి, శ్రద్ధలతో ఉపవాస దీక్షను ఆచరిస్తూ ఆత్మను, శరీరాన్ని శుద్ధి చేసుకోవడంతో పాటు పేద ప్రజలకు దానధర్మాలు చేయడం పవిత్ర రంజాన్ మాసం ప్రత్యేకత అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. గురువారం జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా భీమవరం ఎల్‌హెచ్ టౌన్ హాల్‌లో నిర్వహించిన "ఇఫ్తార్ విందు" కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజిబాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనదని తెలిపారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరిస్తూ భక్తిశ్రద్ధలతో రంజాన్‌ను జరుపుకుంటారని పేర్కొన్నారు. అల్లా ఆశీస్సులతో ముస్లింలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినాల



సందర్భంగా ముస్లిం సోదరులకు ఆయన ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో హిందూ-ముస్లిం సత్సంబంధాలు ఎల్లప్పుడూ బలంగా కొనసాగుతున్నాయని చెప్పారు. రంజాన్ మాసంలో ముస్లింలు స్వీయ నియంత్రణతో, అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షను కొనసాగిస్తారని తెలిపారు. సమాజంలో సౌభ్రాతృత్వం, ఐకమత్యం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జీతం ఇవ్వలేదని గ్యాస్ సిలిండర్ల ట్రక్కు చోరీ.. యూపీలో ఘటన

ట్రక్కు యజమాని వద్ద పనిచేసిన మాజీ డ్రైవర్ల నిర్వాకం

సిలిండర్లను ఓ ఏజెన్సీ యజమానికి అమ్మిన వైనం

ఏజెన్సీ యజమాని సహా ఏడుగురు నిందితుల అరెస్ట్

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఝాన్సీలో ఇటీవల జరిగిన గ్యాస్ సిలిండర్ల ట్రక్కు అపహరణ కేసును పోలీసులు ఛేదించారు. ఈ భారీ చోరీకి పాల్పడిన ఏడుగురు నిందితులను సిప్రి బజార్ పోలీసులు, స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ సంయుక్తంగా అరెస్ట్ చేశాయి. నిందితుల నుంచి చోరీకి గురైన మొత్తం 524 ఎల్‌పీజీ సిలిండర్లతో పాటు రూ.11.10 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో ఈ చోరీ వెనుక ఉన్న ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో ప్రధాన నిందితులైన జావేద్, రితిక్ గతంలో అదే ట్రక్కు యజమాని వద్ద డ్రైవర్లుగా పనిచేశారు. తమకు రావాల్సిన సుమారు 70 వేల రూపాయల జీతం బకాయిలను యజమాని ఇవ్వకపోవడంతో అతడిపై ప్రతీకారం తీర్చుకోవడానికే ఈ దొంగతనానికి ప్లాన్ చేసినట్లు నిందితులు అంగీకరించారు. మార్చి 2 నుంచి 6వ తేదీ మధ్యలో గ్యాస్ ప్లాంట్ బయట ఉన్న ట్రక్కును వీరు అపహరించారు. చోరీ చేసిన సిలిండర్లను నిందితులు ఝాన్సీకి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న సమతార్‌లోని 'శివ గ్యాస్ ఏజెన్సీ' యజమానికి రూ.13లక్షలకు విక్రయించారు. ఈ లావాదేవీలో భాగస్వాములైన ఏజెన్సీ యజమానిని, మరో ముగ్గురు వ్యక్తులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిలో 379 నిండుగా ఉన్న సిలిండర్లు, 135 ఖాళీ సిలిండర్లు ఉన్నాయి. ఈ కేసును వేగంగా ఛేదించిన పోలీస్ బృందానికి ఎస్‌ఎస్పీ 25 వేల రూపాయల నగదు బహుమతిని ప్రకటించారు.

## పెళ్లి బృందం వాహనం బోల్తాపడి ఇద్దరు మృతి

-నిర్మల్ జిల్లాలో ఘోరం

-కొండాపూర్ బైపాస్ వద్ద పేలిన వాహనం టైర్

-తెల్లవారుజామున ప్రమాదం

-పెళ్లి బృందంలోని మరో 15 మందికి గాయాలు



సింధూరదర్శిని: నిర్మల్ జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జిల్లాలోని రూరల్ మండలం కొండాపూర్ బైపాస్ వద్ద పెళ్లి బృందంతో వెళ్తున్న వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో వాహనంలో మొత్తం 17 మంది ఉన్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. నిర్మల్ జిల్లా ఇచ్చోడ మండలం సోన్‌పల్లి గ్రామానికి చెందిన ఒక కుటుంబం బంధువులతో కలిసి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరగనున్న వివాహ వేడుకకు హాజరయ్యేందుకు డీసీఎం వ్యాన్ లో బయలుదేరారు. వ్యాన్ కొండాపూర్ బైపాస్ సమీపానికి చేరుకోగానే టైరు పేలిపోవడంతో వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీనితో వ్యాన్ రోడ్డుపై పల్టీలు కొట్టి పక్కకు పడిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను వెంటనే నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

## 10 మంది ఎమ్మెల్యేలకు బిగ్ రిలీఫ్..

పార్టీ ఫిరాయింపు కేసును ముగించిన సుప్రీంకోర్టు

స్పీకర్ నిర్ణయం నేపథ్యంలో విచారణ ముగిసిందని ప్రకటించిన సుప్రీంకోర్టు

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించగా... స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇప్పటికే ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ఫిరాయింపులపై దాఖలైన మొత్తం 10 పిటిషన్లను స్పీకర్ ఇప్పటికే పరిష్కరించారని సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ ధర్మాసనానికి వివరించారు. సదరు 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ తేల్చిచెప్పినట్లు ఆయన తెలిపారు. సింఘ్వీ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం... స్పీకర్ ఇచ్చిన తీర్పు కాపీలను రెండు రోజుల్లోగా ఫిర్యాదుదారులకు అందజేయాలని ఆదేశించింది. స్పీకర్ తన నిర్ణయాన్ని వెలువరించిన నేపథ్యంలో, ఈ పిటిషన్లపై విచారణ ముగిసినట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది.

# విశాఖలో 20వేల ఉద్యోగాలు..


క్యాప్‌జెమినీకి మంత్రి లోకేశ్ కీలక ప్రతిపాదన - విశాఖలో క్యాప్‌జెమినీ సీఈవో ఐమాన్ ఇజ్జత్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ

20 వేల ఉద్యోగాల సామర్థ్యంతో డెవలప్‌మెంట్ సెంటర్, జీసీసీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

విశాఖ ఐటీ ఎకోసిస్టమ్, భోగాపురం ఎయిర్‌పోర్ట్ వంటి అనుకూలతలను వివరించిన లోకేశ్

ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చిన క్యాప్‌జెమినీ సీఈవో

రాష్ట్రంలో క్వాంటం వ్యాలీ, ఎమర్జింగ్ టెక్నాలజీ ల్యాబ్స్ ఏర్పాటుకూ ప్రతిపాదన



అమరావతి, సింధూరదర్శిని: ఏపీలో పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా, ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ క్యాప్‌జెమినీని రాష్ట్రానికి ఆహ్వానించింది. విశాఖపట్నంలో క్యాప్‌జెమినీ గ్లోబల్ సీఈవో ఐమాన్ ఇజ్జత్‌తో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ సమావేశమై కీలక చర్చలు జరిపారు. సుమారు 20 వేల మందికి ఉద్యోగాలు కల్పించే సామర్థ్యంతో విశాఖలో ఒక భారీ ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా లోకేశ్ ప్రతిపాదించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో విశాఖపట్నం ఐటీ, డేటా సెంటర్ హబ్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతోందని లోకేశ్ వివరించారు. దేశంలోనే అతిపెద్దదైన గూగుల్ డేటా సెంటర్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని, ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మరో మూడు నెలల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రానుండటంతో విశాఖకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని అన్నారు. ఇక్కడ ఉన్న ప్రత్యేక ఐటీ ఎకోసిస్టమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలతో కలిసి ఏఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ వంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై ల్యాబ్‌లు ఏర్పాటు చేసేందుకు కో-డెవలప్‌మెంట్ పార్టనర్‌గా వ్యవహరించాలని లోకేశ్ కోరారు. ఏపీలో 'క్వాంటం వ్యాలీ' అభివృద్ధికి, డెడికేటెడ్ క్వాంటం వర్టికల్ స్థాపనకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

### మంత్రి లోకేశ్ ప్రతిపాదన.. క్యాప్‌జెమినీ సీఈవో సానుకూల స్పందన

మంత్రి లోకేశ్ ప్రతిపాదనలపై క్యాప్‌జెమినీ సీఈవో ఐమాన్ ఇజ్జత్ సానుకూలంగా స్పందించారు. పారిస్ కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా 3.4 లక్షల మంది ఉద్యోగులు ఉండగా, వారిలో 2 లక్షల మంది భారత్‌లోనే ఉన్నారని తెలిపారు. భారత్‌లోని 13 నగరాల్లో తమ కార్యకలాపాలు విస్తరించి ఉన్నాయని వివరిస్తూ, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో క్యాప్‌జెమినీ ఇండియా సీఈవో సంజయ్ చాకే, డబ్ల్యూఎన్ఎస్ గ్లోబల్ సీఈవో కేశవ్ మురుగేశ్ కూడా పాల్గొన్నారు. క్యాప్‌జెమినీ సంస్థ వార్షికాదాయం సుమారు 23.9 బిలియన్ డాలర్లు కావడం గమనార్హం.

# వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం.. జగన్ భావోద్వేగం!

2021 మార్చి 12న ఆవిర్భవించిన వైసీపీ - తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో మిన్నంటిన వేడుకలు

నల్లకాల్వలో ఇచ్చిన మాట కోసమే పార్టీ పుట్టిందన్న జగన్ - వైసీపీ అనేది కోట్లాది మంది ప్రజలు సొత్తు అని వ్యాఖ్య

వైసీపీ అభిమాని కాలర్ ఎగిరేసేలా పార్టీ భవిష్యత్తు ఉంటుందన్న జగన్

విలువలు, విశ్వసనీయతకు పార్టీ కట్టుబడి ఉంటుందన్న వైసీపీ అధినేత



అమరావతి, సింధూరదర్శిని: 2021 మార్చి 12న ఆవిర్భవించిన వైసీపీ... 15 ఏళ్లు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు మిన్నంటాయి. ఈరోజు జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో పార్టీ అధినేత జగన్ వైసీపీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలను ఉద్దేశించి ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. పార్టీ భవిష్యత్తుపై పూర్తి విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. నల్లకాల్వలో ఇచ్చిన మాట కోసమే ఈ పార్టీ పుట్టిందని జగన్ గుర్తుచేశారు. తాను ఇచ్చిన ఆ ఒక్క మాట రాష్ట్ర రాజకీయాల దశను, దిశను మార్చివేసిందని ఆయన అన్నారు. 2011 మార్చి 12న పార్టీ ఆవిర్భవించిందని... వైసీపీ అనేది కోట్లాది మంది ప్రజల సొత్తు అని, మొదటి నుంచి తాను కేవలం ప్రజలను, దేవుడిని మాత్రమే నమ్ముకున్నానని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు వైసీపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పారు. వైసీపీ అభిమాని కాలర్ ఎగరేసేలా పార్టీ భవిష్యత్తు ఉంటుందని ఆయన కార్యకర్తల్లో ధైర్యం నింపారు. తనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న ప్రతి గుండెకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అందజేశారు. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ వైఎసీపీ శ్రేణులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాయి. 2011లో స్థాపించబడిన ఈ పార్టీ, 2019లో భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చి ఐదేళ్ల పాలన పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు, ఎక్స్ వేదికగా కూడా ఆయన భావోద్వేగపూరితమైన పోస్ట్ పెట్టారు. "నా ధైర్యం మీరే.. నా బలం మీరే. నాన్న గారి ఆశయ సాధన కోసం స్థాపించిన మన పార్టీని, నన్ను మీరు గుండెల్లో పెట్టుకున్నారు, భుజాలపై మోస్తున్నారు. కష్టకాలంలో వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం నిలబడుతున్నారు. పార్టీపై నమ్మకం పెట్టుకుని, నాపై నమ్మకం ఉంచి పార్టీ కోసం నిలిచిన మీరే మన పార్టీకి అసలైన బలం.. నా బలం. మన పార్టీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ ప్రయాణం మాత్రమే కాదు. ఒక లక్ష్యంతో లక్షలాది మంది కార్యకర్తల కష్టం, నమ్మకం, త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం. వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు పేరు పేరునా శుభాకాంక్షలు" అని ట్వీట్ చేశారు.

# యశోద ఆసుపత్రిలో ఫేక్ డాక్టర్ హల్‌చల్...

రోగికి మత్తుమందు ఇచ్చి, బంగారం లూటీ - యశోద ఆసుపత్రిలో నకిలీ డాక్టర్ చేతివాటం


రోగికి మత్తు ఇంజెక్షన్ ఇచ్చి, బంగారం అపహరణ - 10 తులాల బంగారంతో ఉడాయించిన మహిళ

సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసుల దర్యాప్తు



సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో ఓ నకిలీ డాక్టర్ కలకలం సృష్టించింది. వైద్యురాలిగా నటిస్తూ ఓ మహిళా రోగికి మత్తుమందు ఇచ్చి, ఆమె ఒంటిపై ఉన్న 10 తులాల బంగారు ఆభరణాలను దోచుకెళ్లింది. ఈ ఘటన ఆసుపత్రి వర్గాలను, రోగుల బంధువులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. వివరాల్లోకి వెళితే... ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన సుధారాణి అనే మహిళ అనారోగ్యంతో యశోద ఆసుపత్రిలో చేరారు. చికిత్స అనంతరం ఆమె గురువారం డిశ్చార్జ్ కావాల్సి ఉంది. ఇదే అదనుగా భావించిన ఓ మహిళ, డాక్టర్ వేషధారణలో వైట్ కోట్ వేసుకుని సుధారాణి గదిలోకి ప్రవేశించింది. చికిత్స చేయాలనే నెపంతో గదిలో ఉన్న రోగి బంధువులను బయటకు పంపింది. అనంతరం సుధారాణికి మత్తు ఇంజెక్షన్ ఇచ్చి, ఆమె ఒంటిపై ఉన్న సుమారు 10 తులాల బంగారాన్ని అపహరించి అక్కడి నుంచి పరారైంది. కాసేపటి తర్వాత గదిలోకి వెళ్లిన బంధువులు, సుధారాణి మత్తులో ఉండటాన్ని, ఆమె ఒంటిపై ఆభరణాలు లేకపోవడాన్ని గమనించి షాక్‌కు గురయ్యారు. వెంటనే ఆసుపత్రి యాజమాన్యాన్ని సంప్రదించగా, ఆ మహిళ తమ సిబ్బంది కాదని, ఆమె ఎవరో తమకు తెలియదని వారు తెలిపారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఆసుపత్రిలోని నర్సింగ్ స్టాఫ్ రూమ్ సమీపంలో ఉన్న సీసీ కెమెరాల్లో నకిలీ డాక్టర్ కదలికలు రికార్డయ్యాయి. ఈ ఫుటేజీ ఆధారంగా నిందితురాలిని గుర్తించే పనిలో ఉన్నారు. ఈ ఘటనకు పాల్పడింది ఆసుపత్రిలో పనిచేసే తెలిసిన వ్యక్తా? లేక బయటి వ్యక్తా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# భారతదేశపు పురుషుల జీవితం ఇంత కఠినమా.. ఆశ్చర్యపరుస్తున్న నగ్నసత్యం!




భారతీయ పురుషుడి జీవితం అంటే కేవలం ఒక ప్రయాణం కాదు, అదొక అలుపెరుగని పోరాటం. పుట్టిన దగ్గరి నుండి చివరి శ్వాస వరకు బాధ్యతల మోత మోయడమే తన విధిగా మారిపోయింది. తన ఇష్టాలను చంపుకుని, తన కలలను త్యాగం చేస్తూ కుటుంబం కోసం అహర్నిశలు శ్రమించే ఒక సగటు భారతీయుడి జీవిత చక్రం ఎలా ఉంటుందో, వయసుతో పాటు అతను ఎదుర్కొనే సవాళ్లు ఏంటో లోతుగా చూద్దాం. బాల్యం నుంచే మొదలయ్యే పరుగు పందెం: ఇక మన భారతదేశం లో ఒక మగపిల్లాడు ఇంట్లో పుట్టిన ఐదేళ్ల నుంచే అతనిపై అంచనాల భారం మొదలవుతుంది. కొందరు మరీ మూడు ఏళ్ల నుండే స్కూల్‌కు పంపుతున్నారు ఇక ఆడుకోవాల్సిన వయసులో పుస్తకాల సంచి భుజాన పడుతుంది. ఇక్కడ హాబీలకు, ఆటపాటలకు సమయం ఉండదు, కేవలం ర్యాంకులు, మార్కుల వేటలోనే బాల్యం కరిగిపోతుంది. 15 నుండి 22 ఏళ్ల వయసు వచ్చేసరికి లక్షలాది మందితో పోటీ పడుతూ కాలేజీ సీటు కోసం, ఆపై ఒక మంచి ఉద్యోగం కోసం రాత్రింబవళ్లు కష్టపడాలి. సమాజం, టీచర్లు చూపించే కఠిన వైఖరి,నెంబర్ వన్ కావాలి అంటూ అతన్ని ఒక యంత్రంలా మారుస్తుంది. తనకంటూ ఒక కల ఉన్నా, అది రేపటి కెరీర్‌కు పనికిరాదని తెలిస్తే అక్కడే ఆ కలని పాతిపెట్టేసి మంచి భవిష్యత్ కోసం భరోసా ఇచ్చే దారిలో నడవాల్సి వస్తుంది. పెళ్లి.. పిల్లలు.. బాధ్యతల చక్రబంధం: ఇక 25 ఏళ్లు దాటాక ఉద్యోగం సంపాదించడమే ఆలస్యం, వెంటనే పెళ్లి, సంసారం అనే మరో పెద్ద బాధ్యత ఎదురవుతుంది. ఇక అప్పటి నుంచి అతని జీవితం తనది కాదు. 30 నుండి 50 ఏళ్ల మధ్య కాలంలో భార్య అవసరాలు, పిల్లల చదువులు, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల ఆరోగ్యం.. ఇలా అన్నింటినీ తన భుజాలపైనే మోయాలి. సొంతానికి ఒక చొక్కా కొనుక్కోవాలన్నా పది సార్లు ఆలోచించే సగటు తండ్రి, పిల్లల ఫీజుల కోసం మాత్రం అప్పులు చేయడానికైనా వెనకాడడు. ఈ క్రమంలో తన పాత హాబీలు, పర్యటనలు, చిన్ననాటి సరదాలన్నీ మరుగున పడిపోతాయి. కుటుంబం చిరునవ్వులో తన ఆనందాన్ని వెతుక్కునే త్యాగశీలిగా అతను మారిపోతాడు. అలుపెరుగని శ్రమ.. నిశ్శబ్ద మరణం: 60 ఏళ్లు దగ్గరపడుతున్నా విశ్రాంతి అన్న మాట అతని డిక్షనరీలో ఉండదు. రిటైర్మెంట్ తర్వాత కూడా పిల్లల సెటిల్మెంట్, మనవళ్ల భవిష్యత్తు అంటూ ఏదో ఒక పని చేస్తూనే ఉంటాడు. ఇక జీవితాంతం ఎండనక, వాననక కష్టపడి సంపాదించి నదంతా ఇతరుల కోసమే ఖర్చు చేస్తాడు. అనారోగ్యం వచ్చినా, ఒళ్లు సహకరించకపోయినా "నాకేం కాలేదులే" అని అబద్ధం చెబుతూ బాధ్యతల నుంచి తప్పుకోడు. చివరికి తనకంటూ ఏమీ మిగుల్చుకోకుండా, తన త్యాగాలను ఎవరికీ చెప్పుకోకుండా నిశబ్దంగా ఈ లోకాన్ని విడిచి వెళ్తాడు. భారతీయ పురుషుడి జీవితం అంటే ఒక నగ్న సత్యం.. అది అంతులేని బాధ్యతల నిరంతర ప్రవాహం అన్నది నిజం.

# పైలట్ల డ్యూటీ టైమ్‌పై ఎయిర్ ఇండియా కీలక ప్రతిపాదన

**పైలట్ల పని గంటలపై సడలింపు కోరుతూ డీజీసీఏను ఆశ్రయించిన ఎయిర్ ఇండియా**

**మధ్యప్రాచ్య ఉద్రిక్తతల వల్ల విమానాల దారి మళ్లింపు ప్రధాన కారణం**

**పనివేళలు, డ్యూటీ పీరియడ్ పొడిగించాలని విజ్ఞప్తి - ఎయిర్ ఇండియా ప్రతిపాదనను పరిశీలిస్తున్న డీజీసీఏ**

మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా విమానయాన సంస్థలు తమ మార్గాలను మార్చుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో టాటా గ్రూప్ యాజమాన్యం లోని ఎయిర్ ఇండియా... పైలట్ల విమాన విధి నిర్వహణ సమయ పరిమితి (ఫ్డీటీఎల్) నిబంధనల నుంచి తాత్కాలికంగా సడలింపు ఇవ్వాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌ను ఆశ్రయించింది. కొన్ని సుదూర మార్గాల విమానాలకు ముగ్గురు పైలట్లకు బదులుగా ఇద్దరితోనే నడపడానికి, అలాగే గరిష్ఠ ప్రయాణ సమయాన్ని పెంచడానికి అనుమతి ఇవ్వాలని ఎయిర్ ఇండియా కోరింది. ప్రస్తుతం ఉన్న 10 గంటల గరిష్ఠ ప్రయాణ సమయాన్ని 1 గంట 3 నిమిషాలు పెంచి, సుమారు 11 నుంచి 11.5 గంటలకు పొడిగించాలని అభ్యర్థించింది. అలాగే, గరిష్ఠ ఫ్లైట్ డ్యూటీ పీరియడ్‌ను 13 గంటల నుంచి 1 గంట 45 నిమిషాలు పెంచి, 14 గంటల 45 నిమిషాలకు చేర్చాలని కోరింది.




మధ్యప్రాచ్యంలోని కొన్ని దేశాల గగనతలంలో ఆంక్షలు, భారత విమానాలకు పాకిస్థాన్ గగనతలం మూసివేయడం వంటి కారణాలతో విమానాలు అరేబియా సముద్రం, మధ్య ఆసియా మీదుగా సుదీర్ఘ మార్గాల్లో ప్రయాణించాల్సి వస్తోంది. దీనివల్ల ప్రయాణ సమయం, ఇంధన వినియోగం పెరగడమే కాకుండా, సిబ్బంది డ్యూటీ సమయంపై కూడా ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పటికే 11 మధ్యప్రాచ్య దేశాల గగనతలాన్ని ప్రమాదకర జోన్లుగా పరిగణిస్తూ, వాటిని వాడొద్దని డీజీసీఏ భారత విమానయాన సంస్థలకు సూచించింది. ఇరాన్, ఇరాక్ గగనతలాన్ని తప్పించడం వల్ల ఎయిర్ ఇండియా పలు సుదూర విమానాల ప్రయాణ సమయం గణనీయంగా పెరిగింది. ఈ కారణంగా గత వారం పలు విమానాలను రద్దు చేసింది. ప్రస్తుతం ఎయిర్ ఇండియా ప్రతిపాదనను నియంత్రణ సంస్థ పరిశీలిస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే, ఇండిగో వంటి ఇతర విమానయాన సంస్థల నుంచి ఇలాంటి అభ్యర్థనలు ఇంకా రాలేదని అధికారులు తెలిపారు.

# సచిన్ రిటైర్మెంట్ వెనుక అసలు కథ.. ఏళ్ల తర్వాత బయటపెట్టిన సందీప్‌పాటిల్

**రిటైర్మెంట్‌కు ఏడాది ముందే సచిన్‌ను తప్పించాలని భావించిన బీసీసీఐ**

**ఈ విషయాన్ని నేరుగా సచిన్‌కే చెప్పినట్లు వెల్లడించిన సందీప్ పాటిల్**

**మీ స్థానంలో మరొకరిని చూస్తున్నామని చెప్పగానే సచిన్ షాక్ అయ్యాడన్న మాజీ చీఫ్ సెలెక్టర్**

**బుమ్రా, షమీలను తెచ్చినా.. సచిన్‌ను తొలగించామన్న పేరే మిగిలిందంటూ ఆవేదన**



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రిటైర్మెంట్ విషయంలో బీసీసీఐ మాజీ చీఫ్ సెలెక్టర్ సందీప్ పాటిల్ సంచలన విషయాలు వెల్లడించాడు. సచిన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకడానికి ఏడాది ముందే, అతడిని జట్టు నుంచి తప్పించాలని సెలక్షన్ కమిటీ భావించిందని తెలిపాడు. ఈ విషయాన్ని నేరుగా సచిన్‌కే చెప్పినప్పుడు అతను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడని పాటిల్ గుర్తుచేసుకున్నాడు. 24 ఏళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుతాలు సృష్టించిన సచిన్, 2013లో రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే, 2012లో సచిన్ ఫామ్ అంత గొప్పగా లేదు. ఆ ఏడాది ఆడిన తొమ్మిది టెస్టుల్లో కేవలం 23.80 సగటుతో ఒక్క సెంచరీ కూడా లేకుండా నిరాశపరిచాడు. వన్డేల్లోనూ అతని సగటు 31.50 మాత్రమే. ఈ నేపథ్యంలో సెలక్షన్ కమిటీ ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన సందీప్ పాటిల్, "ఆ సమయంలో నేను సచిన్‌తో మాట్లాడాను. 'మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?' అని అడిగాను. దానికి అతను 'ఎందుకు?' అని ప్రశ్నించాడు. సెలక్షన్ కమిటీ మీ స్థానంలో మరొకరిని చూస్తోందని చెప్పాను. ఆ మాట విని సచిన్ షాక్ అయ్యాడు. కొంతసేపటి తర్వాత మళ్లీ ఫోన్ చేసి 'మీరు చెప్పేది నిజమేనా?' అని అడిగాడు. నేను 'అవును' అని స్పష్టం చేశాను" అని ఆనాటి సంభాషణను వివరించాడు. అయితే, సెలక్టర్లకు ఒక ఆటగాడిని బలవంతంగా రిటైర్ చేయించే అధికారం ఉండదని పాటిల్ స్పష్టం చేశాడు.

"సెలక్టర్లు కేవలం ఒక ఆటగాడిని జట్టు నుంచి తప్పించగలరు. కానీ, మీ కెరీర్ ముగిసిందని చెప్పలేరు. మేము అతని ప్రణాళికలు అడిగాం, అతను కొనసాగాలని కోరుకున్నాడు. మేం సరే అన్నాం" అని తెలిపాడు. చివరకు రిటైర్మెంట్ నిర్ణయాన్ని సచిన్ స్వయంగా తీసుకుని తనకు తెలియజేశాడని పాటిల్ పేర్కొన్నాడు. తన హయాంలో జస్‌ప్రీత్ బుమ్రా, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అజింక్యా రహానే, మహమ్మద్ షమీ వంటి స్టార్లను జట్టులోకి తెచ్చామని, కానీ ప్రజలు ఆ విషయాలను గుర్తుంచుకోలేదని పాటిల్ ఆవేదన వ్యక్తం చేశాడు. "ప్రజలు ఎందుకు కోపంగా ఉన్నారో నాకు అర్థమైంది. అతను సచిన్ టెండూల్కర్. కానీ మేము బుమ్రా, షమీ వంటి వారిని తెచ్చాం. ఆ విషయాలు ఎవరూ మాట్లాడరు. కేవలం సచిన్‌ను మేం డ్రాప్ చేశామనే గుర్తుంచుకున్నారు" అని అన్నాడు. చివరికి సచిన్, 2013 నవంబర్ లో ముంబైలోని వాంఖడే స్టేడియంలో వెస్టిండీస్‌తో తన చివరి టెస్ట్ మ్యాచ్ ఆడి క్రికెట్‌కు ఘనంగా వీడ్కోలు పలికాడు.




# యుద్ధం వల్ల అమెరికాకు భారీగా ఖర్చు.. తొలి 6 రోజుల్లోనే లక్ష కోట్లు

**ఇరాన్ పై దాడులకు అత్యాధునిక మిసైళ్లు ప్రయోగిస్తున్న అగ్రరాజ్యం**

**యుద్ధం సుదీర్ఘంగా కొనసాగే సూచనలతో అదనపు నిధుల కోసం ట్రంప్ సర్కార్ వేట**

**మరో 50 బిలియన్ డాలర్ల బడ్జెట్ కేటాయించాలని కాంగ్రెస్‌కు ప్రతిపాదనలు**

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు అగ్రరాజ్యం అమెరికాకు చమటలు పట్టిస్తున్నాయి. గత 12 రోజులుగా ఇరాన్‌పై చేస్తున్న దాడులకు అమెరికా మంచినీళ్లలా డబ్బు ఖర్చు చేస్తోంది. యుద్ధం మొదలైన మొదటి ఆరు రోజుల్లోనే డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం ఏకంగా 11.3 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. భారత కరెన్సీలో ఇది దాదాపు లక్ష కోట్ల రూపాయలకు పైమాటే. సెనేటర్లతో జరిగిన అంతర్గత సమావేశంలో రక్షణ శాఖ అధికారులు ఈ గణాంకాలను బయటపెట్టారు. గత నెల 28న యుద్ధం మొదలైన తొలి రెండు రోజుల్లోనే సుమారు 5.6 బిలియన్ డాలర్ల విలువైన అత్యాధునిక ఆయుధ సామగ్రిని అమెరికా ప్రయోగించింది. అయితే, క్షేత్రస్థాయిలో వాస్తవ ఖర్చు ఈ అంచనాల కంటే చాలా ఎక్కువగా ఉండొచ్చని సెనేటర్ క్రిస్ కూన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దయుద్ధం సుదీర్ఘంగా కొనసాగే సూచనలు కనిపిస్తుండటంతో అదనపు నిధుల కోసం ట్రంప్ సర్కార్ వేట మొదలుపెట్టింది. త్వరలోనే మరో 50 బిలియన్ డాలర్ల బడ్జెట్ కేటాయించాలని కోరుతూ వైట్‌హౌస్ కాంగ్రెస్‌కు ప్రతిపాదనలు పంపనుంది. ఇప్పటికే అమెరికా రక్షణ శాఖ నిల్వలు నిండుకుంటున్నాయని, ప్రస్తుత యుద్ధం సైనిక శక్తిని మరింత కుంగదీస్తుందని కాంగ్రెస్ సభ్యులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు, దేశంలో ఇంధన సంక్షోభం తలెత్తకుండా చమురు నిల్వలను విడుదల చేసేందుకు కూడా అమెరికా సన్నాహాలు చేస్తోంది.

# ఇఫ్తార్ విందులు సరే... రంజాన్ తోఫా ఏది?: షర్మిల

**రంజాన్ తోఫా ఇవ్వకుండా ఇఫ్తార్ విందులు ఎందుకని ప్రభుత్వానికి ప్రశ్న**

**చంద్రబాబు మోదీకి, బీజేపీకి భయపడుతున్నారని ఆరోపణ**

**మైనారిటీ సంక్షేమంపై కూటమి ప్రభుత్వానిది బూటకమని విమర్శ**

**వెంటనే పేద ముస్లింలకు తోఫా పంపిణీ చేయాలని డిమాండ్**



అమరావతి, సింధూరదర్శిని: ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందులు బాగానే ఉన్నాయని, కానీ పేద ముస్లింలకు ఇస్తానన్న 'రంజాన్ తోఫా' సంగతేంటని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్య మంత్రి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'చంద్రన్న తోఫా' ఇస్తామని చెప్పి, రెండేళ్లుగా ఎందుకు అమలు చేయడం లేదని ఆమె నిలదీశారు. ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న ప్రభుత్వానికి, 12 లక్షల పేద ముస్లిం కుటుంబాలకు తోఫా ఇవ్వడానికి అవసరమైన రూ.65 కోట్లు బరువయ్యాయా?" అని విమర్శించారు. గతంలో తోఫా ఇవ్వనందుకు జగన్‌కు ముస్లింలు బుద్ధి చెప్పారని, ఇప్పుడు మీకు ఎలా చెప్పాలో ఆలోచించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం చెబుతున్న మైనారిటీ సంక్షేమం అంతా బూటకమని షర్మిల ఆరోపించారు. "చంద్రబాబు ప్రధాని మోదీకి వణుకుతున్నారు. బీజేపీకి, ఆర్ఎస్ఎస్ భావజాలానికి ముఖ్యమంత్రి గులాంగిరీ చేస్తున్నారు. మైనారిటీలకు నిధులిస్తే తమ సంక్షేమం ఎక్కడ ఆగిపోతుందోనని భయపడుతున్నారు" అని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకు మైనారిటీల అభివృద్ధిపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తక్షణమే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అనుచరుడి అరెస్ట్

**పరారీలో ఉన్న మరో నిందితుడు కర్నాటి సతీశ్**

అమరావతి, సింధూరదర్శిని: వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడు కర్నాటి వీరభద్రరావును విజయవాడ పటమట పోలీసులు ఈరోజు అరెస్టు చేశారు. ఏపీ హైకోర్టు అడ్వకేట్‌ను కిడ్నాప్ చేసి, నిర్బంధించి హింసించినట్లు నమోదైన కేసులో వీరభద్రరావును ఏ-1గా పోలీసులు చేర్చారు. కేసు వివరాల్లోకి వెళితే... 2023 నవంబర్ 7వ తేదీన హైకోర్టు అడ్వకేట్‌ను అక్రమంగా నిర్బంధించి, తీవ్రంగా హింసించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తనపై దొంగ కేసులు పెట్టి, కిడ్నాప్ చేసి, ప్రాణభయం చూపించి బలవంతంగా ఆస్తులు రాయించుకున్నారని సదరు అడ్వకేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కిడ్నాప్ ఉదంతంలో అప్పటి డీఎస్పీ పల్లంరాజు, ఎస్ఐ రబ్బానీ నిందితులకు సహకరించినట్లు విచారణలో తేలింది. వీరు ఇప్పటికే శాఖాపరమైన చర్యల్లో భాగంగా సస్పెన్షన్‌లో ఉన్నారు. ఈ కేసులో కర్నాటి వీరభద్రరావుతో పాటు కర్నాటి సతీశ్‌లపై కూడా తీవ్రమైన అభియోగాలు ఉన్నాయి. వీరిద్దరూ పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి అత్యంత సన్నిహితులుగా పేరు పొందారు. వీరభద్రరావు అరెస్టుతో ఈ కేసులో కీలక పురోగతి లభించినట్లయింది. మరో నిందితుడు కర్నాటి సతీశ్ కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ కేసులో విజయవాడ పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.






# మధుమేహ వ్యాధిగ్రస్తులు మరచిపోయినప్పటికీ

## ఈ ఆహారాలు తినకూడదు...లేకపోతే అది ప్రాణాంతకం...!






మధుమేహ వ్యాధిగ్రస్తులకు పోషక లక్ష్యాలు ఆరోగ్యకరమైన వ్యక్తుల లక్ష్యాలకు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. ఒక వ్యక్తికి డయాబెటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయిన తర్వాత, వారు వారి జీవితాంతం సేకరణలో ఉండాలి. అన్ని సూక్ష్మపోషకాలను కలిగి ఉన్న ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించడానికి, మధుమేహ వ్యాధిగ్రస్తులు వారు తీసుకునే ప్రతి ఆహారం గురించి జాగ్రత్తగా ఉండాలి.

చక్కని సమతుల్య ఆహారం డయాబెటిస్‌తో సంబంధం ఉన్న సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది వారి జీవన నాణ్యతను మెరుగుపర చడానికి మరియు వారి లక్షణాలను నిర్వహించడానికి సహాయపడుతుంది. చెడు ఆహారం ఎంపికలు గుండె సమస్యలు వంటి ఇతర వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యకరమైన జీవితానికి దూరంగా ఉండవలసిన ఆహారాల గురించి ఈ వ్యాసంలో మీరు కనుగొంటారు.

**బంగాళాదుంపలు**

బంగాళాదుంపలో పిండి పదార్థం అధికంగా ఉంటుంది మరియు అధిక గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉన్న ఆహారాలు డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతాయి. బంగాళాదుంపలను అధికంగా తీసుకోవడం మధుమేహం లేదా సంబంధిత సమస్యలను కలిగిస్తుంది. అలాగే, బంగాళాదుంపలు పిండి కూరగాయల క్రిందకు వస్తాయి. అందుకే దీనిని డయాబెటిక్ డైట్ నుండి మినహాయించారు.

**మొక్కజొన్న**

మొక్కజొన్న ప్రాథమికంగా తీపి కూరగా యగా పరిగణించబడుతుంది. ఇందులో విట మిన్లు, ఖనిజాలు మరియు డైటరీ ఫైబర్ అధి కంగా ఉన్నప్పటికీ, పెద్ద మొత్తంలో తినేటప్పుడు ఇది గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. అధిక ఫ్రక్టోజ్ కార్న్ సిరప్ తీసుకోవడం మధు మేహానికి దారితీస్తుంది.

**అరటి**

అరటిపండ్లు చాలా ముఖ్యమైన పోషకాలతో కూడిన పండు. చక్కెర తక్కువగా ఉన్నప్పటికీ, అవి పిండి పదార్థాలు. అవి డయాబెటిస్ ప్రమాదానికి కూడా దోహదం చేస్తాయి. అరటిపండ్లు మధుమేహాన్ని నిర్వహించడానికి సహాయపడతాయి, కానీ వాటి పెద్ద మొత్తం హైపోగ్లైసీమిక్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది.

**అధికంగా ప్రాసెస్ చేసిన తెల్ల పిండి**

అధికంగా ప్రాసెస్ చేయబడిన తెల్లటి పిండిలో ప్రాసెస్డ్ కార్బ్స్ ఉంటాయి. అవి వేగ వంతమైన శక్తిని అందించవచ్చు. కానీ అధిక ప్రాసెసింగ్ ద్వారా పోషకాలు క్షీణిస్తాయి. మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే తెల్ల పిండితో చేసిన కేకులు మరియు మఫిన్లు వంటి కాల్చిన వస్తువులను మానుకోండి.

**తెలుపు బియ్యం(వైట్ రైస్)**

వైట్ బ్రెడ్ మరియు వైట్ పాస్తా వంటి తెల్ల ధాన్యాలు పిండి పదార్థాలు ఎక్కువగా ఉం టాయి. అన్ని ధాన్యాలలో పిండి పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికీ, తృణధాన్యాలతో పోలిస్తే అవి తెల్ల ధాన్యాలు ఎక్కువగా ఉంటాయి. డయాబెటిస్‌ను నిర్వహించడానికి మధుమేహ వ్యాధిగ్రస్తులు అధికఫైబర్ ధాన్యపు ఆహారాలకు మారాలి.




**మాంసం ఉత్పత్తులు**

శరీర పెరుగుదలకు ప్రోటీన్లు చాలా ముఖ్యమైనవి. గొడ్డు మాంసం, గొర్రె మరియు సీఫుడ్ వంటి కొన్ని మాంసం ఉత్పత్తులలో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. అయితే, అధిక మోతాదులో డయాబెటిస్ వస్తుంది. అయిన ప్పటికీ, దాని తక్కువ వినియోగం డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. బీన్స్, కాయలు మరియు చిక్కుళ్ళు వంటి మొక్కల వనరుల నుండి ప్రోటీన్లను తీసుకోండి.

**అధిక కొవ్వు ఉన్న పాల ఉత్పత్తులు**

పాల ఉత్పత్తులలో కాల్షియం మరియు విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అయిన ప్పటికీ, కొవ్వు అధికంగా పెరుగు, పాలు, అధిక కొవ్వు జున్ను మరియు తియ్యటి పెరుగు వంటి గ్లూకోజ్ స్థాయిలను పెంచుతుంది మరియు లాక్టోస్ అధికంగా ఉండటం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది.

**పండ్ల రసాలు**

డయాబెటిక్ ఆహారంలో పండ్లు ఒక ముఖ్యమైన భాగం. కానీ ఆ పండ్ల నుండి తయా రైన పండ్ల రసాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతాయి. పండ్లను రసాలుగా మార్చిన ప్పుడు, వాటిలోని ఫైబర్ విచ్ఛిన్నమవుతుంది.



అలాగే, జోడించిన చక్కెరలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు హానికరం.



**బాటిల్స్‌లో నిల్వచేసిన ఊరగాయలు**

బాటిల్ ఫుడ్స్‌లో సోడియం అధికంగా ఉంటుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులలో అధిక రక్తపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. ఈ ఆహారాలకు దూరంగా ఉండాలి. అలాగే, ఆహారంలో ఉప్పు తీసుకోవడం తగ్గించండి.

**సంతృప్త మరియు ట్రాన్స్ కొవ్వులు**


వెన్న, ఫ్రెంచ్ ఫ్రైస్, బంగాళాదుంప చిప్స్, బర్గర్స్, పిజ్జా, మయోన్నైస్ మరియు అనేక ఇతర ఆహారాలు సంతృప్త మరియు ట్రాన్స్ కొవ్వులు కలిగి ఉంటాయి. వారు గుండె జబ్బులు మరియు డయాబెటిస్ సమస్యలతో ముడిపడి ఉన్నారు.

**శక్తి పానీయాలు**

మార్కెట్ ఆధారిత ఎనర్జీ డ్రింక్స్‌లో కృత్రిమ స్వీటెనర్ మరియు కెఫిన్ అధికంగా ఉంటాయి. ఇవి తీసుకున్న తర్వాత చాలా కాలం ఇన్సులిన్ స్థాయిని పెంచుతాయి. డయాబెటిస్‌ను నిర్వ హించడానికి దాని వినియోగాన్ని మానుకోండి.

**ఎండిన పండ్లు**

ద్రాక్ష, ప్రూనే, అత్తి పండ్లను మరియు ఎండిన బెర్రీలు వంటి ఎండిన పండ్లు అనేక ఆరోగ్య ప్రయోజనాలతో యాంటీఆక్సిడెంట్ల యొక్క గొప్ప వనరులు. అయినప్పటికీ, వాటిలో సాంద్రీకృత సహజ చక్కెరలు ఉంటాయి మరియు కేలరీలు అధికంగా ఉంటాయి. ఇవి పెద్ద మొత్తంలో తినేటప్పుడు శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతాయి.

# క్రికెట్‌లో ఫిక్సింగ్ కలకలం.. వెస్టిండీస్ ఆల్‌రౌండర్‌పై ఐసీసీ వేటు

**వెస్టిండీస్ క్రికెట్‌లో వెలుగు చూసిన అవినీతి కుంభకోణం – ఆల్ రౌండర్ జావాన్ సియర్లెస్ సహా ముగ్గురిపై ఐసీసీ చర్యలు**

**బిమ్10 టోర్నమెంట్‌లో ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు – ముగ్గురినీ తాత్కాలికంగా సస్పెండ్ చేసిన ఐసీసీ**

**ఐపీఎల్‌లో గతంలో కేకేఆర్ తరపున ఆడిన సియర్లెస్**

అంతర్జాతీయ క్రికెట్‌లో అవినీతి నిరోధక నియమావళి ఉల్లంఘనపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కఠినంగా వ్యవహరించింది. వెస్టిండీస్ ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ జావాన్ సియర్లెస్, టైటాన్స్ జట్టు యజమాని చిత్రరంజన్ రాథోడ్, జట్టు అధికారి గ్రిఫిత్‌పై అభియోగాలు మోపింది. వీరిని తక్షణమే అన్ని రకాల క్రికెట్ కార్యకలాపాల నుంచి తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. 2023-24లో జరిగిన బిమ్10 టోర్నమెంట్‌లో ఈ ముగ్గురూ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ టోర్నమెంట్ క్రికెట్ వెస్టిండీస్ యాంటీ కరప్షన్ కోడ్ పరిధిలోకి వస్తుంది. మ్యాచ్ ఫలితాలను ప్రభావితం చేయడం (ఫిక్సింగ్), అవినీతి కార్యకలాపాలకు ఇతరులను ప్రోత్సహించడం, విచారణకు సహకరించకపోవడం వంటి పలు అభియోగాలను వీరిపై మోపారు. రాథోడ్‌పై మూడు, సియర్లెస్‌పై నాలుగు, గ్రిఫిత్‌పై నాలుగు అభియోగాలను సీడబ్ల్యూఐ కోడ్ కింద నమోదు చేశారు. వీటికి అదనంగా జట్టు అధికారి గ్రిఫిత్‌పై ఐసీసీ యాంటీ కరప్షన్ కోడ్ కింద మరో అభియోగం కూడా ఉంది. అంతర్జాతీయ మ్యాచ్‌లకు సంబంధించిన విచారణలో సాక్ష్యాలను తారుమారు చేయడం ద్వారా విచారణకు అడ్డుపడ్డారని ఆరోపించారు. ఈ అభియోగాలపై స్పందించేందుకు నిన్నటి నుంచి 14 రోజుల గడువు ఇచ్చారు.




జావాన్ సియర్లెస్ గతంలో వెస్టిండీస్ అండర్-19 జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. కరేబియన్ ప్రీమియర్ లీగ్ (సీపీఎల్)లో ఆడాడు. 2018 ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) జట్టులో కూడా సభ్యుడిగా ఉన్నాడు. తాజా ఆరోపణలతో అతని కెరీర్ ప్రమాదంలో పడింది.

# సినిమా న్యూస్



పాలక్ తివారీ పూల గ్లాం లుక్ పూర్తిగా సొగసుగా ఉంది పాలక్ తివారీ తన సొగసు మరియు ఆధునిక గ్లామర్ యొక్క అప్రయత్నమైన సమ్మేళనంతో దృష్టిని ఆకర్షిస్తూనే ఉంది.

## లుక్‌తో అంచనాలు పెంచుతున్న చైతూ



'తండేల్' సినిమా సూపర్ హిట్ తర్వాత నాగ చైతన్య కెరీర్ విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నాడని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఆయన ఎంపిక కూడా అలాగే అనిపిస్తుంది. చాలా కాలంగా ఎదురు చూస్తున్న నాగచైతన్య మూవీ అప్‌డేట్ వచ్చింది. విరూపాక్ష దర్శకుడు కార్తీక్ దండు దర్శకత్వంలో నాగ చైతన్య హీరోగా వృషకర్మ రూపొందుతున్న విషయం తెల్సిందే. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో నాగ చైతన్య లుక్ పై ఇటీవలే క్లారిటీ వచ్చింది. ఇప్పటి వరకు చైతన్యను చూడని విధంగా దర్శకుడు కార్తీక్ చూపించబోతున్నాడు. అంతే కాకుండా నాగ చైతన్య యొక్క గత చిత్రాలతో పోల్చితే ఈ సినిమా పూర్తి విభిన్నంగా ఉంటుందని అంటున్నారు. విరూపాక్ష సినిమాకు ఏమాత్రం తగ్గకుండా దర్శకుడు కార్తీక్ ఈ సినిమాను రూపొందించే పనిలో ఉన్నాడని తెలుస్తోంది. నాగ చైతన్య సోషల్ మీడియా పోస్ట్.. తాజాగా నాగ చైతన్య షేర్ చేసిన ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బీయింగ్ అర్జున్ అంటూ జిమ్‌లో డంబెల్స్‌తో వర్కౌట్ చేస్తున్న ఫోటోలను షేర్ చేయడంతో పాటు, ఆన్ సెట్ ఫోటోలు, సినిమాలోని లుక్ ను రివీల్ చేయడం ద్వారా నాగ చైతన్య మరోసారి సినిమా గురించి చర్చ జరిగేలా చేశాడు. అర్జున్ పాత్ర కోసం నాగ చైతన్య ఎంతగానో కష్టపడుతున్నాడు. జిమ్‌లో ఆయన వర్కౌట్స్ గంటల పాటు సాగుతున్నట్లు ట్రైనర్ చెప్పుకొచ్చాడు. ఇప్పటికే నాగ చైతన్య సిక్స్ ప్యాక్ బాడీతో చాలా ఫిట్ గా కనిపిస్తున్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా చాలా ఫిట్‌గా నాగ చైతన్య కనిపిస్తున్నాడు అంటూ ఈ ఫోటోలకు అభిమానులు తెగ కామెంట్స్ చేస్తున్నారు. నాగ చైతన్య లుక్ కి అంతా ఫిదా కావడం మాత్రమే కాకుండా వృషకర్మ సినిమాపై అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి. తండేల్ సినిమా తర్వాత.. సాధారణంగా నాగ చైతన్య అనగానే ఒక సాఫ్ట్ కార్నర్ కుర్రాడు గుర్తుకు వస్తాడు. కానీ ఈ సినిమా తర్వాత మొత్తం మారబోతుంది. తండేల్‌తో కొంత వరకు తన ఇమేజ్‌ను మార్చుకున్న నాగ చైతన్య ఇప్పుడు పూర్తిగా తన ఇమేజ్ ను మార్చుకునే పనిలో ఉన్నాడట. పూర్తి స్థాయి యాక్షన్ సినిమాలు గతంలో చేసిన నాగ చైతన్య, అందుకు తగ్గ ఫిజిక్ ను ట్రై చేయలేదు. కానీ ఈసారి పాత్రలకు తగ్గట్లుగా ఫిజిక్ ను రెడీ చేసుకుంటూ, తన అభిమానులను నూటికి నూరు శాతం సంతృప్తి పరచడం కోసమే అన్నట్లుగా నాగ చైతన్య సినిమాలకు రెడీ అవుతున్న తీరు చూస్తుంటే ముచ్చటేస్తుందని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. ఈ మధ్య కాలంలో నాగ చైతన్య సినిమాల సంఖ్య తగ్గించినప్పటికీ క్వాలిటీ పెంచాడనే టాక్ కూడా ఉంది. మరో వంద కోట్ల మూవీ లోడ్ కావాలి అంటే ఇంతకు మించి అన్నట్లుగా నాగ చైతన్య కష్టపడాల్సిందే అంటూ అభిమానులు మాట్లాడుకుంటున్నారు. విశాల్ కార్తీక్ దండు దర్శకత్వంలో వృషకర్మ మూవీ.. వృషకర్మ సినిమా నిర్మాణంలో సుకుమార్ భాగస్వామ్యం కావడంతో పాటు, ఆయన స్క్రిప్ట్ వర్క్ సలహాలు కచ్చితంగా వర్కౌట్ అవుతాయనే విశ్వాసంను అంతా వ్యక్తం చేస్తున్నారు. విభిన్న చిత్రాలతో దర్శకుడు కార్తీక్ దండు ముందు ముందు స్టార్ దర్శకుల జాబితాలో చేరబోతున్నాడనే విశ్వాసం కూడా వ్యక్తం అవుతోంది. మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్ మూవీగా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ వీడియోకు మంచి స్పందన వచ్చింది. సినిమా ఎప్పుడెప్పుడు విడుదల అవుతుందా అని అక్కినేని ఫ్యాన్స్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాతో నాగ చైతన్య బాక్సాఫీస్ వద్ద మరోసారి తన సత్తా చాటడం ఖాయం. వంద కోట్లతో మరోసారి బాక్సాఫీస్ ను నాగ చైతన్య షేక్ చేయాలని అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. ఈ ఫోటోలు చూస్తుంటే బాక్సాఫీస్ ను షేక్ చేసేందుకు చైతూ జిమ్ లో కసరత్తులు చేస్తున్నట్లుగా అనిపిస్తోంది.

## ఉస్తాద్ భగత్ సింగ్ సెన్సార్ రిపోర్ట్...

పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా విడుదలకు రెడీ అయింది. మార్చి 19న విడుదల కాబోతున్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. పవన్ కళ్యాణ్ కెరీర్ లో గబ్బర్ సింగ్ చాలా ప్రత్యేకమైన మూవీ అనడంలో సందేహం లేదు. పవన్ హిట్ సినిమాల జాబితాలో గబ్బర్ సింగ్ ముందు వరుసలో ఉంటుంది. అలాంటి గబ్బర్ సింగ్ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చిన హరీష్ శంకర్ మళ్లీ ఇన్నాళ్ల తర్వాత పవన్ తో ఈ సినిమా తీయడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా మొదటి నుంచి జాగ్రత్త పడుతూ దర్శకుడు హరీష్ శంకర్ ఈ సినిమాను రూపొందించాడు. పూర్తి స్థాయి వినోదాత్మకంగా, పక్కా మాస్ కమర్షియల్ మూవీగా ఈ సినిమా ఉంటుందని హరీష్ శంకర్ పలు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు. ఆయన అన్నట్లుగానే మూవీ ఉందని సెన్సార్ నుంచి వస్తున్న రిపోర్ట్‌ను చూస్తే అర్థం అవుతోంది. ూాంజవతీఅంవఎవత్ ఉస్తాద్ భగత్ సింగ్ సెన్సార్ టాక్... విడుదలకు మరికొన్ని రోజుల సమయం ఉన్న నేపథ్యంలో తాజాగా ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగింది. సెన్సార్ బోర్డ్ ఈ సినిమాకు ఖ/ూ సర్టిఫికెట్ ఇచ్చారు. ఈ సినిమా మొత్తం రన్ టైమ్‌ను 2 గంటల 34 నిమిషాలకు లాక్ చేశారు. ఫస్ట్ హాఫ్ ఒక గంట 11 నిమిషాలు కాగా, సెకండ్ హాఫ్ ను ఒక గంటల 23 నిమిషాలకు లాక్ చేశారు. సెన్సార్ పూర్తి అయిన తర్వాత సినిమాపై మరింతగా పాజిటివ్ టాక్ వినిపిస్తోంది. సెన్సార్ చేసిన బోర్డ్ సభ్యులు చాలా పాజిటివ్‌గా సినిమా పై వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఏం కోరుకుంటున్నారో అదే ఈ సినిమాలో దర్శకుడు హరీష్ శంకర్ చూపించాడని పేర్కొన్నారు. గబ్బర్‌సింగ్ తరహా ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా సాగిందని కూడా వారు అంటున్నారు. హరీష్ శంకర్ స్టైల్, పవన్ కళ్యాణ్ మ్యానరిజంతో సినిమా సాగిందని సెన్సార్ బోర్డ్ వారి టాక్. గబ్బర్ సింగ్ తర్వాత పవన్ కళ్యాణ్... గబ్బర్‌సింగ్ తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి రాబోతున్న మరో పవర్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఉస్తాద్ భగత్ సింగ్ ఉందంటూ సెన్సార్ బోర్డ్ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికే సినిమా బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అంటూ అభిమానులు, ఇండస్ట్రీ వర్గాల వారు నమ్మకంగా ఉన్నారు. తాజాగా సెన్సార్ బోర్డ్ నుంచి వచ్చిన రిపోర్ట్‌తో సినిమాపై అంచనాలు మరింతగా పెరగనున్నాయి. పవన్ కళ్యాణ్ ఈ మధ్య కాలంలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫ్యాన్స్ కి ఫుల్ కిక్ ఇచ్చిన విషయం తెల్సిందే. ముఖ్యంగా ఓజీ సినిమా ఫక్త్ ఫ్యాన్స్ మూవీ అన్నట్లుగా సాగింది. అయితే ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ మాత్రం గతంలో వచ్చిన గబ్బర్‌సింగ్ మాదిరిగా ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్, అన్ని వర్గాల వారిని అలరించే మూవీగా నిలువబోతుంది. సెన్సార్ రిపోర్ట్ అనుసారం సినిమా అత్యధిక వసూళ్ల రికార్డ్‌ను చేరే అవకాశం పుష్కలంగా కనిపిస్తోంది. హరీష్ శంకర్, పవన్ కళ్యాణ్ మార్క్ ఎంటర్‌టైనర్.. పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన ఈ సినిమాలో హీరోయిన్‌గా శ్రీలీల నటించింది. ఇంకా ముఖ్య పాత్రల్లో రాశి ఖన్నా, సాక్షి వైద్య కనిపించబోతున్నారు. ఈ సినిమా ట్రైలర్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ట్రైలర్ విడుదల కాకుండానే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేయడంతో సినిమాకి మరింత పబ్లిసిటీ దక్కడం ఖాయం. మరో రెండు రోజుల్లో ట్రైలర్ విడుదల కానుంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమా గురించి ఆకాశమే హద్దు అన్నట్లుగా అభిమానుల్లో అంచనాలు పెరుగుతాయని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. తప్పకుండా ఈ సినిమా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకోవడం ద్వారా పవన్ కళ్యాణ్ మరిన్ని సినిమాలు చేసే అవకాశం ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. పవన్ రాజకీయాలతో ఎంత బిజీగా ఉన్నా కొంత సమయంను కేటాయించి ఉస్తాద్ భగత్ సింగ్ ని చేయడం జరిగింది. ఈ సినిమా ఆయన స్థాయిని మరింత పెంచడం ఖాయం అని అభిమానులు నమ్మకంగా ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున విడుదల కాబోతున్న ఉస్తాద్ భగత్ సింగ్ రికార్డ్ స్థాయి ఓపెనింగ్స్ ను దక్కించుకోవడం ఖాయం అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## నెంబర్ వన్ స్థానం ఓ మ్యాజికల్ చైర్ లాంటిదే!

టాలీవుడ్‌లో నెంబర్ వన్ స్థానం అనేది ఒక మ్యాజికల్ కుర్చీ లాంటిది. అది ఎప్పుడూ ఒకరికే సొంతం కాదు. కాలం మారుతున్న కొద్దీ, ప్రేక్షకుల అభిరుచులు మారుతున్న కొద్దీ ఆ కుర్చీలో కూర్చునే వ్యక్తులు కూడా మారుతూనే ఉంటారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ కాలం నుండి నేటి ప్రభాస్, మహేష్ బాబు, ఎన్టీఆర్, చరణ్, బన్నీ వరకు ఈ నెంబర్ వన్ ఆట నిరంతరం సాగుతూనే ఉంది. ఈ స్థానం ఎందుకు శాశ్వతం కాదంటే.. సినీ పరిశ్రమలో అగ్రస్థానం అనేది కేవలం ఒక సినిమా విజయంతోనే ముడిపడి ఉంటుంది. ఒక హీరో వరుసగా రెండు భారీ బ్లాక్ బస్టర్లు కొడితే, ట్రేడ్ వర్గాలు , అభిమానులు ఆయననే నెంబర్ వన్ గా కీర్తిస్తుంటారు. కానీ అదే హీరో తర్వాత సినిమా ఆశించిన విజయం సాధించకపోయినా? లేదా మరో హీరో అంతకంటే పెద్ద ఇండస్ట్రీ హిట్ కొట్టినా సమీకరణాలు వెంటనే మారిపోతుంటాయి. ఇక్కడ గెలుపు గుర్రాలు మారుతుంటాయి తప్ప గెలుపు ఎప్పుడూ ఒకే చోట ఆగిపోదు. గత దశాబ్ద కాలం చూస్తే ఒక్కో హీరో ఒక్కో సమయంలో తమ హవాను చాటుకున్నారు. అప్పట్లో –పోకిరి–తో మహేష్ , –మగధీర–తో రామ్ చరణ్, –గబ్బర్ సింగ్–తో పవన్ కళ్యాణ్ అగ్రస్థానాన్ని ఆక్రమించారు. ఇంకా మరెంతో మంది స్టార్లు ఆ స్థానాన్ని చూసిన వారే. అటుపై –బాహుబలి– తో ప్రభాస్ గ్లోబల్ రేంజ్‌కు వెళ్ళారు. తాజాగా –పుష్ప–తో అల్లు అర్జున్ సత్తా చాటారు. అంటే ప్రతి ఫ్రైడే ఒక కొత్త చరిత్రను రాసే అవకాశం ఉంటుంది. ఇది ఏ హీరోకైనా వర్తిస్తుంది. నెంబర్ వన్ స్థానాన్ని నిర్ణయించడంలో కేవలం వసూళ్లు మాత్రమే కాకుండా, హీరో ఎంచుకునే కథలు మరియు దర్శకుల కాంబినేషన్లు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. రాజమౌళి, సుకుమార్ వంటి దర్శకులతో పనిచేసినప్పుడు హీరో ఇమేజ్ అమాంతం పెరిగిపోతుంది. ఆ సమయంలో సదరు హీరోను మించిన వారు లేరనే భావన కలుగుతుంది. సినిమా అనేది ఒక టీమ్ వర్క్. కేవలం హీరో ఇమేజ్ మాత్రమే సినిమాను కాపాడలేదు. కథలో దమ్ము లేకపోతే ఎంతటి స్టార్ హీరోకైనా బాక్సాఫీస్ వద్ద చుక్కెదురు తప్పదు. అభిమానుల అంచనాలు కూడా ఈ స్థానాలను మారుస్తుంటాయి. నేటి తరం ప్రేక్షకులు కేవలం తమ అభిమాన హీరో అని థియేటర్‌కు రావడం లేదు. కథలో కొత్తదనం ఉంటేనే బ్రహ్మరథం పడుతున్నారు. ఒక హీరో తన ఫామ్ కోల్పోయి, పాత పద్ధతిలోనే ని నివాలం చేస్తుంటే, మరో యువ హీరో కొత్త తరహా కథలతో వచ్చి ఆ స్థానాన్ని భర్తీ చేస్తున్నాడు. అందుకే అగ్ర హీరోలు కూడా తమ స్థానాన్ని కాపాడుకోవడానికి నిరంతరం ప్రయోగాలు చేయాల్సి వస్తోంది. స్టార్‌డమ్ అనేది ఒక ప్రవాహం లాంటిది. ఇందులో ఒడిదుడుకులు సహజం. నిజమైన స్టార్ అంటే కేవలం నెంబర్ వన్ స్థానంలో ఉండటం మాత్రమే కాదు. ఓటమి ఎదురైనప్పుడు కూడా తన మార్కెట్‌ను కాపాడుకుంటూ మళ్ళీ పవర్‌ఫుల్ కమ్‌బ్యాక్ ఇవ్వడం. బాక్సాఫీస్ లెక్కలు మారుతుండవచ్చు. కుర్చీలు మారుతుండవచ్చు. కానీ ప్రేక్షకులకు వినోదాన్ని అందించే క్రమంలో ప్రతి హీరో తనదైన ముద్ర వేస్తూనే ఉంటారు. ఈ ఆరోగ్యకరమైన పోటీనే తెలుగు సినిమాను నేడు ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిందని కాదనలేని నిజం



Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662